సమావేశము - VII
వాల్యూము - II
నెం. 5

వెల : రూ. 13-00
16 ఏప్రిల్, 2017
ఆదివారం,
(శక సం. 1939,
చైత్రం - 26)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

**I.** సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు : ... 1

1) వ్యవసాయ మరియు సహకార శాఖకు చెందిన 2017, తెలంగాణ ఉద్యానవనాల, నర్సరీల (క్రమబద్ధీకరణ) నమోదు నియమాలు మరియు 28.01.17 తేదిలో తెలంగాణ గెజిట్ నెం.3 భాగం ఐ లో ప్రచురించబడిన ప్రతిని 2010, ఉంచడమైనది.

**II.** సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు : ... 1

1) BAC (15.04.2017) ప్రతిని పెట్టడమైనది.

**III.** ప్రభుత్వ బిల్లులు : ... 1

1) తెలంగాణ వెనుకబడిన తరగతుల, అనుసూచిత కులాల మరియు అనుసూచిత తెగల (రాష్ట్ర విద్యా సంస్థలలో సీట్లు మరియు సర్వీసులలో నియామకాలు లేదా పదవులలో రిజర్వేషన్) బిల్లు 2017 (ఆమోదించబడినది)

2) తెలంగాణ వారసత్వ (రక్షణ, పరిరక్షణ, సంరక్షణ మరియు నిర్వహణ బిల్లు 2017) (ఆమోదిచబడినది)

3) తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను బిల్లు - 2017 (ఆమోదించబడినది)

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఏడవ సమావేశము – నాలుగవ రోజు)

## ఆదివారం, ఏప్రిల్ 16, 2017

(సభ సాయంత్రం గం. 4.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: సభకు నమస్కారం. ఏడవ సెషన్, రెండవ సమావేశానికి అందరికీ స్వాగతం. నూతనంగా ఈ సభలోకి అడుగుపెట్టిన సభ్యులకు సాదర స్వాగతం. 27.03.2017వ తేదీతో ముగిసిన సమావేశం తరువాత, ఈ ఎగువ సభకు నలుగురు సభ్యులు కొత్తగా ఎన్నిక కావడం జరిగింది. అయితే వారిలో శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ మరియు శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డిగార్లు తిరిగి ఎన్నిక కావడం జరిగింది. వారికి ఈ సభ పునఃస్వాగతం పలుకుతున్నది. అదే విధంగా శ్రీ ఎలిమినేటి కృష్ణారెడ్డిగారు మరియు శ్రీ మైనంపల్లి హనుమంతరావు గారు నూతనంగా ఎన్నికై, మొట్టమొదటిసారిగా ఈ సభకి విచ్చేసిన సందర్భంగా వారికి కూడా ఈ సభ సాదర స్వాగతం పలుకుతున్నది.

(సభ్యుల హర్షధ్వానాలు)

MR. CHAIRMAN: The paper are deemed to have been laid on the Table:

**I. PAPERS LAID ON THE TABLE**

A copy of the Telangana Registration of Horticulture Nurseries (Regulation) Rules, 2017 and published in Part-I of the Extraordinary of Telangana Gazette No.3, dated 28.1.2017, Agriculture and Co-operation Department as required under Sub-section (2) of Section 23 of the Telangana Registration of Horticulture Nurseries (Regulation) Act, 2010 (Act No. 13 of 2010).

MR. CHAIRMAN: The paper are deemed to have been placed on the Table:

**II. PAPERS PLACED ON THE TABLE**

A copy of the Report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 15th April, 2017.

MR. CHAIRMAN: I am to announce to the House that I have received following message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 16th April, 2017:

1. The Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Services under the State) Bill, 2017 (L.A. Bill No.6 of 2017).

2. The Telangana Heritage (Protection, Preservation, Conservation and Maintenance) Bill, 2017 (L.A. Bill No.7 of 2017).

3. The Telangana Goods and Services Tax Bill, 2017. (L.A. Bill No.8 of 2017)"

The above Bills will be taken-up now.

**III. GOVERNMENT BILLS**

MR. CHAIRMAN: I now request, the Hon'ble Chief Minister to move the motion for taking into consideration of the above Bill.

SRI K. CHANDRASEKHAR RAO: Chairman Sir, I beg to move :

"That the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Services under the State) Bill, 2017 (L.A. Bill No.6 of 2017)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. The Hon'ble Chief Minister may explain the salient features of the Bill.

(Then the Bill was mooted for discussion)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఈ రోజు ఉదయం నేను శాసనసభలో ప్రస్తావించాను చారిత్రాత్మకమైన రోజుగా ఈ రోజును మేము పరిగణిస్తున్నాము. అనేక కారణాంతరాల వల్ల తెలంగాణ సమాజంలో చెలరేగిన అశాంతి గురించి మనందరికీ తెలుసు. మీరు కూడా ఆనాడు టిఎన్జీవో నాయకుడిగా ఉద్యమంలో పాలు పంచుకున్నారు. అందరం కలిసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. మన కలను సాకారం చేసుకున్నాము. కొత్త రాష్ట్రం ఏర్పడినప్పుడు నేపథ్యం కూడా మారుతుంది. ఈ రోజు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సంబంధించి కొంత సమాచారాన్ని సభ్యులకు తెలియజేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను.

1953వ సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తరువాత, మారిన పరిస్థితుల నేపథ్యంలో, అవసరమైన మేరకు రిజర్వేషన్లు, తదితర సమస్యల పరిష్కారం కొరకు వాళ్లు కొత్తగా కమీషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన దృష్ట్యా రిజర్వేషన్లు పెంచుకోవడమో, తగ్గించుకోవడమో జరిగింది. అదే పద్ధతిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విడివడి, కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయబడింది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలంగాణలో ముస్లింల జనాభా 9 శాతం ఉండేది. గిరిజనుల జనాభా 6 శాతం ఉండేది. ఉద్యమ సమయంలో మేము చెప్పాము మా వాళ్ల సంఖ్య పల్చబడిపోతున్నది, వారికి చేకూరవలసిన లబ్ధి చేకూరడం లేదు. వారికి అందవలసిన ప్రయోజనాలు అందడం లేదని వివిధ వేదికల మీద మేము చెప్పాము. వాటిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే, ఏ వర్గం ప్రజలకు ఏ రకంగా లాభం చేకూరుతుందో తెలియచెప్పవలసిన ఒక ఉద్యమ నాయకుడిగా ఆ నాడు నా పైన ఉంది. ఈ రెండు వర్గాల ప్రజలకు రిజర్వేషన్ల శాతం పెరుగుతుందని చాలా స్పష్టంగా ఆ రోజు మనం చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ వర్గాల ప్రజలకు తప్పకుండా ఈ న్యాయం చేస్తామనే హామీ కూడా ఇవ్వడం జరిగింది.

అయితే వాళ్లు చాలా కాలంగా ఈ ప్రయోజనం కొరకు ఎదురుచూస్తున్న విషయం కూడా మనకు తెలుసు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత రెండవ నెలలోనే క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకుని, లంబాడి తండాలు, గోండు గూడేలు, కోయ గూడేలను గ్రామ పంచాయతీలుగా చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈ రెండు వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ల మీద కూడా మనం కమీషన్లు వేయాలని తీర్మానించి, తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రెండు కమీషన్ల నియామకం జరిగిన తరువాత వాళ్లు విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వానికి రిపోర్టులను సమర్పించడం జరిగింది. ఆ దరిమిలా ఎవరికి రిజర్వేషన్ కల్పించాలన్నా మన దేశంలో ఒక పద్ధతి ఉంది. మతపరమైన రిజర్వేషన్లు మనం కల్పించలేము. ఇవ్వం కూడా. కులపరమైన రిజర్వేషన్లు కూడా ఇచ్చే అవకాశం మనకు లేదు. సామాజిక, ఆర్థిక, వెనుకబాటు తనాన్ని నిర్ధారణ చేసుకుని, వాళ్లు ఏ కులంలో ఉన్నా, ఏ మతంలో ఉన్నా, బిసి కేటగిరి క్రిందనే రిజర్వేషన్ కల్పించడమనే పద్ధతి మన దేశంలో అమలులో ఉంది. షెడ్యూల్డ్ క్యాస్ట్‌లు, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌ని మినహాయిస్తే, ఎవరికి రిజర్వేషన్ కల్పించాలన్నా కూడా వారి ఆర్థిక, సామాజిక వెనుకబాటు తనాన్ని పరిగణనలోకి తీసుకుని, ఇవ్వడం జరుగుతుందన్నది మనందరికీ తెలిసిన విషయమే. రెండు కమీషన్ల రిపోర్టులు వచ్చిన దరిమిలా, బిసి కమీషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వారు అధ్యయనం చేయడం జరిగింది. వారి దగ్గర నుండి కూడా రిపోర్టు వచ్చిన తరువాత ఈ బిల్లును తయారుచేసుకుని, ముందుకుపోతున్నాము. ఉదయం శాసనసభలో కూడా సభ్యులు అడిగిన అనేక ప్రశ్నలకు జవాబు చెప్పడం జరిగింది. ఇందులో కొన్ని ధర్మ సందేహాలు, ధర్మ సంకటాలు కూడా ఉన్నాయి. నేనొక మాట ఇక్కడ స్పష్టంగా మనవి చేయదలచుకున్నాను. ఆ రోజు ఉద్యమంలో ఉన్నప్పుడు, ఫలానా శాతం రిజర్వేషన్ ఇస్తామని చెబితే, దాదాపు 150 సందర్భాలలో నన్ను చాలా మంది ప్రశ్నించడం జరిగింది. వాటికి నేను సమాధానం చెప్పడం కూడా జరిగింది. అవి సమావేశాలు కావచ్చు, ప్రెస్ కాన్ఫరెన్సులు కావచ్చు, టి.వి. చర్చలు లేదా ఇతర వేదికలు కావచ్చు. చాలా సందేహాలు వెలిబుచ్చారు. ముస్లింలకు నాలుగు శాతం చేస్తేనే అభ్యంతరాలు వెలువడ్డాయి, మీరు 12 శాతం ఎలా చేస్తారన్నారు. ఏ పద్ధతిలో చేస్తారనే మాట అడిగారు. గిరిజనులకు సరే, రాజ్యాంగబద్ధంగా అవకాశం ఉన్నా, మరోపక్క మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఉంది. వారికి మాత్రం ఎలా పెంచుతారని చాలామంది, చాలా రకాలుగా ప్రశ్నలు అడిగారు. ఆ సందర్భంలో నేను చాలా స్పష్టంగా చెప్పాను. మరొకసారి తమ ద్వారా గౌరవ శాసన మండలి సభ్యులకు చాలా సుస్పష్టంగా, విడమర్చి చెప్పదలచుకున్నాను.

చట్టం అనేది దేశంలో అందరికి ఒకటే ఉంటుంది. రాష్ట్రాలను బట్టి అది మారదు. ఒక రాష్ట్రానికి ఒకటి, మరొక రాష్ట్రానికి మరొకటి

ఉండే ఆస్కారం లేదు. కాని చాలా చిత్రంగా మన దేశంలో ఆ పరిస్థితి మనం చూస్తూ ఉన్నాము. సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంటు విషయంలో కూడా చాలా మందికి అపోహలు ఉన్నాయి. చాలా మందికి సరైన సమాచారం లేదు. అవసరమైన వాళ్లు తప్ప, పట్టించుకొని, అధ్యయనం చేసిన వాళ్లు చాలా తక్కువ. రాజ్యాంగంలో ఎక్కడా కూడా 50 శాతానికి లోబడి రిజర్వేషన్లు ఉండాలని లేదు. నేను మీకు అర్థం కావడానికి కొంచెం విపులీకరించి చెబుతాను. ఆ రోజు, అంటే పదకొండు సంవత్సరాల క్రితం తమరు కూడా నాతో పాటు ఉద్యమంలో ఉన్నారు. ఆ నాడు నేను ఆషామాషీగా, గుడ్డిగా ప్రకటించలేదు. మార్గం ఉందా, లేదా, మనం చేయగలుగుతామా, లేదా అని చాలా జాగ్రత్తగా ఆలోచించిన తరువాతనే ఆ రోజు మనం ప్రకటన చేసాము. తమిళనాడు రాష్ట్రంలో in the year 1980, అక్కడి ప్రభుత్వం, Social Welfare Department ద్వారా, G.O.No. 73 జారీ చేస్తూ, తమ రాష్ట్రంలో రిజర్వేషన్ల శాతాన్ని పెంచి, 68 శాతం అమలుచేయడానికి శ్రీకారం చుట్టినారు.

1980 నుండి 1990 వరకు ఏ ఇబ్బంది లేకుండా, నిరాటంకంగా అది అమలు జరిగింది. మరల 1990లో 1 శాతం రిజర్వేషన్ ఎస్టీలకు పెంచడం జరిగింది. దానితో తమిళనాడులో రిజర్వేషన్ల శాతం 69 శాతానికి చేరుకుంది. ఆ తరువాత మరల రెండు సంవత్సరాలకు అంటే 1992లో శ్రీ వి.పి. సింగ్‌గారు భారతదేశానికి ప్రధానమంత్రి అయినారు. అప్పుడు బిసి రిజర్వేషన్ల గురించి మండల్ కమీషన్ నివేదిక రావడం జరిగింది. అందుకు వ్యతిరేకంగా, అనుకూలంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు దేశమంతటా జరిగినాయి. ఈ నేపథ్యంలో ఇందిరాసహాని అనే ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన ఒక అమ్మాయి ఈ విషయంలో సుప్రీం కోర్టుకి వెళ్లడం జరిగింది. సుప్రీం కోర్టు అప్పుడు ఏమి ఆలోచించారోగాని, రిజర్వేషన్లు మొత్తం 50శాతం మించకూడదు అనే ఒక జడ్జిమెంటుని వాళ్లు ఇవ్వడం జరిగింది. అదే జడ్జిమెంటులో వారు ఇంకొక విషయాన్ని కూడా ఉటంకించడం జరిగింది. Hard and fastగా 50 శాతం రిజర్వేషన్ అన్నారు. అదే జడ్జిమెంట్‌లో వారు ఇంకొక విషయం కూడా చెప్పినారు. అది ఏమిటంటే ఏదైనా వర్గానికి ఏ రాష్ట్రంలోగాని, లేదా కేంద్ర ప్రభుత్వంలోగాని రిజర్వేషన్ చేయవలసిన ప్రత్యేక పరిస్థితి ఉంటే, ప్రభుత్వానికి ఆ భావన ఉంటే, ఆ వర్గానికి సంబంధించిన quanatifiable data అంటే గణించదగిన లెక్కను సమర్పించాలి. ఆ డేటా impeccable and unquestionableగా ఉండాలి. అనుమానాస్పదంగా ఉండరాదు. పకడ్బందీగా, ఏ వర్గానికి ఆ రిజర్వేషన్ తలపెడుతున్నారో వారికి సంబంధించిన డేటా quantifiableగా ఉండాలి. అది impeccableగా, justfiableగా ఉండాలి. Socially and economically వారి backwardness కూడా establish కావాలి. అట్లా ఉన్నట్లయితే రిజర్వేషన్ ఇవ్వవచ్చు అని సుప్రీం కోర్టు అదే జడ్జిమెంటులో చెప్పడం జరిగింది. ఈ విషయం చాలా మందికి తెలియదు.

50 శాతానికి పైబడి రిజర్వేషన్ అమలు చేస్తున్న రాష్ట్రాలు మొత్తం ఎనిమిది ఉన్నాయి. తమిళనాడులో 69 శాతం, ఛత్తీస్‌ఘడ్‌లో 58 శాతం, మహారాష్ట్రలో 52 శాతం, అరుణాచల్ ప్రదేశ్‌లో 80 శాతం, మేఘాలయలో 80 శాతం, నాగాల్యాండ్‌లో 80 శాతం, మిజోరాంలో 80 శాతం, మరియు జార్ఖండ్‌లో 60 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. నేను చివరగా చెప్పిన ఐదు రాష్ట్రాలలో 80 శాతం చొప్పున నాలుగు రాష్ట్రాలు, జార్ఖండ్ 60 శాతం ఇవన్నీ కూడా ఒకటే వర్గం అంటే ఎస్టీలకు రిజర్వేషన్లు అమలుచేస్తున్నాయి. ఎందుకంటే అవి almost 100% ఎస్టీ రాష్ట్రాలుగా ఉన్నాయి కాబట్టి, 80 శాతం రిజర్వేషన్ ఎస్టీల కొరకు అమలు చేస్తున్నారు. ఇవన్నీ కూడా నేను ఆ రోజున తీసుకున్న లెక్కలే. ప్రకటన చేయడానికి ముందు పరిశీలించిన అంశాలు. దేశంలో ఎక్కడైనా 50 శాతానికి మించి ఉందా, లేదా, ఉంటేనే మనం చేయగలుగుతాము. ఇందుకోసం ఆ రాష్ట్రాలు ఏ ప్రయత్నం చేశాయో, మనం కూడా అదే ప్రయత్నం చేద్దాము. మనకు ఆ మార్గం ఉంటుందనే ఉద్దేశంతో ఆ రోజు నిర్ణయం తీసుకోవడం జరిగింది. తమిళనాడు మన పొరుగు రాష్ట్రం. మన పక్కనే ఉంటుంది. ఇప్పటికే 37 సంవత్సరాల నుండి నిరాటంకంగా అమలు చేస్తున్నారు. ఈ బిల్లు పాస్ చేసుకున్న తరువాత నేను కేంద్ర ప్రభుత్వాన్ని గాని, లేదా సుప్రీం కోర్టుని అడగబోయే ప్రశ్న ఒకటే ఒకటి. దేశంలో రాష్ట్రానికో కానూన్ ఉంటుందా? మొత్తం దేశానికి ఒకటే కానూన్ ఉంటుందా? ఇన్ని రాష్ట్రాలు అమలు చేసినప్పుడు, మా పొరుగున ఉన్న తమిళనాడు 69 శాతం అమలు చేసినప్పుడు, మరి మాకు ఏ విధంగా చెయ్యరు? అనే ప్రశ్ననే మనం దేశం ముందుకు తీసుకొని పోతాము.

తమిళనాడు వాళ్లు అనుసరించిన విధానం ఒకటి ఉంది. దానిని కూడా గౌరవ సభ్యుల బెనిఫిట్ కోసం వివరిస్తాను. దాని వలన మనకు బిల్ సరళంగా పాస్ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. 1992లో మండల్ కమీషన్ వలన చెలరేగిన వివాదంలో సుప్రీం కోర్టు ఒక తీర్పుని ఇచ్చింది. అది తమిళనాడుకి కూడా ఎఫెక్ట్ అయింది. అప్పుడు కేంద్రంలో ప్రభుత్వం మారిపోయి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రి అయినారు. జయలలితగారు తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ నాడు

తమిళనాడు ప్రభుత్వం ప్రధానమంత్రిని, కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించారు. మా దగ్గర రిజర్వేషన్లను చాలా సంవత్సరాలుగా అమలు చేస్తున్నాము. ప్లగ్గు పీకేసినట్లు, సడన్‌గా ఇప్పుడు కట్ చేస్తే అశాంతి వస్తుంది, రాష్ట్రమంతా అల్లకల్లోలమవుతుంది, మరి మేము ఏమి చేయాలని అడిగితే, దానికి కేంద్ర ప్రభుత్వం వారికి ఇచ్చిన సలహా ఏమిటంటే మీరు quantifiable data తీసుకుని, మీ పరిస్థితిని, అవసరాన్ని establish చేసుకుని, మీ దగ్గర ఒక చట్టం పాస్ చేసుకుని రండి. దానికి మేము రాష్ట్రపతి ఆమోదం ఇప్పించి, 9th Scheduleలో పెట్టి, మీకు రక్షణ ఇస్తామని చెప్పారు. ఆ విధంగా Act 45 of 1994 వాళ్లు పాస్ చేసుకుని, దాన్ని తీసుకుని కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లారు. దానికి వాళ్లు రాష్ట్రపతి ఆమోదం ఇచ్చి, 9th Scheduleలో చేర్చినారు. వాళ్లు మళ్లా దానిని తమిళనాడుకి పంపించి, మీరు తీర్మానం తీసుకుని రండి, అని చెబితే వాళ్లు ఆ విధంగా తీర్మానం చేయడం వలన 9th Scheduleలో పెట్టారు. ఇప్పుడు అక్కడ continuousగా అమలు జరుగుతున్నది.

ఇంకొక మాటతో కూడా వాళ్లు సుప్రీం కోర్టు ముందుకి పోయారు. మరల ఒకాయన కేసు వేసాడు. ఈ విధంగా ప్రభుత్వం 9th Scheduleలో చేర్చడం సబబయిన ముచ్చటనా? బేసబబయిన ముచ్చటనా? ఏది కరెక్టు అనే విచారణ చేపట్టడం జరిగింది. అప్పటినుండి ఇప్పటిదాకా ఆ కేసు విచారణలోనే ఉంది. దాదాపు రెండు దశాబ్దాలు. అది తేలలేదు.

మనము ఈ రోజు ప్రయత్నం చేస్తున్నది ఏమిటంటే తమిళనాడు రాష్ట్రం అని ఉన్న చోట తెలంగాణ రాష్ట్రం అని పెట్టాము. అంతే. మిగిలినదంతా మక్కీకి మక్కీ.. ఒక్క అక్షరం కూడా మార్చలేదు. దానినే మనం ఇక్కడ పాస్ చేసి, తీసుకుపోతున్నాము. అక్కడ ఏ పార్టీ అధికారంలో ఉందనేది లెక్కకు రాదు.

**4.20 సా.** Technically, Government of India is Government of India. Whatever the government is there, that government has to implement. ఎందుకంటే తమిళనాడు రాష్ట్రం యొక్క చట్టాన్ని తీసుకొని మీరు ఏవిధంగానైతే చేశారో అదే విధంగా చేయాలని మన వాదన. ఎందుకంటే మేము ఈదేశంలో కొత్త రాష్ట్రంగా ఏర్పడ్డాం. కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత సంభవించిన పరిణామం చూస్తే – ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు సంబంధించి 90శాతం జనాభా ఉంది. అందులో ఎవ్వరికీ ఎటువంటి అనుమానం ఉండనక్కర్లేదు. 90శాతం వీకర్ సెక్షన్స్ పాపులేషన్ ఉన్నటువంటి ఈ రాష్ట్రంలో 50శాతం రిజర్వేషన్‌తో మీరు సర్దుకోండంటే మనకు కుదరదు. తమిళనాడులాగా, జార్ఖండ్‌లాగా, నార్త్ ఈస్టర్న్ స్టేట్స్‌లాగా మనకి కూడా రిజర్వేషన్ అదనంగా పెరగవలసిన ఆవశ్యకత ఉంటుంది. ఆ దరిమిలా మనం ప్రకటించుకున్న మేరకు దీన్ని చేస్తున్నాం.

ఇంకొక సంతోషకరమైన మాట గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో.. మన దళిత జనాభా 16.3శాతం ఉంది, వాళ్లకి మనం అమలు చేస్తున్న రిజర్వేషన్ 15శాతం. రాబోయే వారం రోజుల్లో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ని అపాయింట్ చేయబోతున్నాం. దాని ద్వారా రిపోర్టు తీసుకొని, దళితులకు ఈ రాష్ట్రంలో ఒక శాతం అదనంగా రిజర్వేషన్‌ని తప్పకుండా పెంచుతాం. అదే విధంగా బిసి వర్గాల నుంచి కూడా మన మీద ఒత్తిడి ఉంది, మాకు కూడా రిజర్వేషన్ కోటాని పెంచాలని వాళ్లు కోరుతున్నారు. మాకు కూడా రిజర్వేషన్ కావాలని ఎంబిసిలు అడుగుతున్నారు. కాబట్టి బిసి వర్గాల రిజర్వేషన్ కొంతమేర పెరగవలసిన అవసరం ఉంది. బిసిలలో మరొక విచిత్రమైన పరిస్థితి ఉంది. కొన్ని కులాలకైతే వృత్తులే లేవు. ఉన్న కొన్ని వృత్తులు పనికి రాకుండా పోతున్నాయి. చేనేత వృత్తి దెబ్బ తింటోంది. జువెలరీ షాపులు వచ్చిన తర్వాత కంసలి పని చేసే వాళ్లవృత్తి పోతోంది. కుమ్మరి వృత్తి పోయింది. ఈరోజుల్లో ఎవ్వరూ కుండల్లో వంట చేసే పరిస్థితి లేదు. ఏ దీపావళికో, సాగుకో, బోనాలకో తప్ప ఈరోజు ఎవ్వరూ కుమ్మరి కుండలు వాడే పరిస్థితి లేదు. వాళ్లను ఏవిధంగా కాపాడుకోవాలి? వాళ్ల వృత్తి పోయింది. ఇలా రకరకాలుగా ఉంది. ఈ మధ్యన మన స్పీకర్ గారు, మన ఆర్థిక మంత్రి గారు వివిధ బిసి వర్గాల వాళ్లను పిలిచి మాట్లాడితే ... వాళ్లు అనేక సమస్యలు, బాధలు ఏకరువు పెడుతూ, అనేక సహాయాలు కావాలని కోరడం జరిగింది. దాని దృష్ట్యా కొన్ని స్కీములు టేకప్ చేశాం. ఎంబిసిలకు ప్రత్యేకంగా ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రూ.1000కోట్ల బడ్జెట్‌ను కేటాయించుకున్నాం. ఇప్పుడు దాన్ని ప్రాక్టికల్‌గా అమలు చేయవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, దాంట్లో తమరు కూడా కొంత పాత్ర పోషించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు, వాళ్లకి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. దాన్ని అందరూ పూర్తిగా అవగాహన చేసుకొని సరిగ్గా చేస్తే కొత్త రాష్ట్రంలో బాగా జరిగే ఆస్కారం ఉంటుంది.

కాబట్టి ఆ ప్రకారంగా మనం ముందుకు పోవలసిన అవసరం ఉంటుంది. ఆల్‌రెడీ బిసి కమిషన్‌కి రెఫరెన్స్ ఇచ్చి ఉన్నాం. నిన్న క్యాబినెట్ మీటింగులో రెండు దఫాలుగా డిసైడ్ చేశాం. వాళ్లకి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్(టిఓఆర్) ఇస్తున్నాం. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి, బిసి అనే క్యాప్ క్రింద ఎన్ని కులాలున్నాయి, వాళ్లు ఏమి చేస్తున్నారు, ఏమి చేసి బతుకుతున్నారు, సక్రమంగా ఉన్నారా లేరా

అనే విషయాలను తేల్చడానికి మన రాష్ట్రానికి అవసరమైన సమగ్రమైన, హిస్టారికల్ డాక్యుమెంటును, ఒక శాశ్వత నివేదికను సమర్పించమని బిసి కమిషన్‌ని కోరాలని నిన్న క్యాబినెట్ మీటింగులో నిర్ణయం తీసుకున్నాం. రేపు బిసి వెల్ఫేర్ మినిస్టర్ గారు బిసి కమిషన్‌కి ఆదేశాలు ఇవ్వబోతున్నారు. సమగ్రమైన నివేదిక సమర్పించడానికి వాళ్లకి ఆరు నెలల సమయం ఇవ్వబోతున్నాం. అంటే ఆరు నెలల తర్వాత చేస్తామని కాదు, six months is the highest cap. వాళ్లు నివేదిక మూడు నెలలకు ఇవ్వొచ్చు, నాలుగు నెలలకు ఇవ్వొచ్చు, రెండు నెలలకే ఇవ్వొచ్చు. ఎప్పుడు ఇస్తే అప్పుడు ఎస్టీలకు రిజర్వేషన్ పెంచే విషయం ప్లస్ బిసిలకు రిజర్వేషన్ పెంచే విషయాన్ని మళ్లీ తీసుకొని నేనే ఈ సభ ముందుకు వస్తానని మనవి చేస్తున్నాను.

కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కాబట్టి, 90శాతం బలహీన వర్గాల ప్రజలున్నారు కాబట్టి, గతంలో ఇచ్చిన కొన్ని హామీలున్నాయి కాబట్టి, దీన్ని అమలు చేయవలసిన అవసరం ఉంది. ఇంకొక విషయాన్ని ఈ సందర్భంలో చాలా స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఇది మతపరంగా ఇస్తున్న రిజర్వేషన్ కాదు. ఇది కొత్తగా ఇస్తున్న రిజర్వేషన్ కాదు. గత కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి–ఇ గ్రూపు క్రింద ముస్లింలలో నిరుపేదలైన, సామాజికంగా, ఆర్థికంగా ఎవరైతే వెనుకబడి ఉన్నారో వాళ్లకి 4శాతం రిజర్వేషన్ కల్పించింది, అల్‌రెడీ అమలు జరుగుతోంది. అదే విధంగా ఇస్లాంని నమ్మే దూదేకుల వాళ్లకి ఒక శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతోంది. ఆరోజు ఇచ్చిన హామీ మేరకు, రాష్ట్రంలో పెరిగిన ముస్లిం జనాభాను దృష్టిలో పెట్టుకొని దాన్ని ఇంప్రూవ్ చేస్తున్నామే తప్ప, నూటికి నూరు శాతం ముస్లిం కమ్యూనిటీకి మేము రిజర్వేషన్ ఇవ్వడం లేదు. ఎవరైతే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారో ఆ వర్గాలకు న్యాయం జరగాలి. వాళ్లు ఒక మతానికి చెందిన వాళ్లు కాబట్టి రిజర్వేషన్ ఇవ్వం అని అనడం ధర్మం కాదు.

ఈరోజు ప్రధానమంత్రి గారు ముస్లింల వెనుకబాటుతనం గురించి ఏదో సభలో మాట్లాడినట్లుగా అర్బన్ డెవలప్‌మెంటు మినిస్టర్ గారు చెబుతున్నారు. P.M. Narendra Modi intervenes at BJP National Executive Meeting, talks of backwardness among muslims also. భువనేశ్వర్‌లో జరిగిన బిజెపి నేషనల్ ఎగ్జిక్యూటివ్ మీటింగులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీగారు మాట్లాడుతూ ఈ మాట చెప్పారు. చాలా సంతోషకరమైన విషయం. ఇంతకు ముందు శాసనసభలో నేను చెప్పాను. కాంగ్రెస్ పార్టీ మిత్రులు కొంత అపనమ్మకం వెలిబుచ్చితే చెప్పాను. ఎందుకో ఏమో నాకు కొంత ఆత్మవిశ్వాసం ఎక్కువ. తెలంగాణ వస్తుందని చెప్పిన నాడు కూడా ఎవ్వరూ నమ్మలేదు. ఆరు మాసాలలో కరెంటు పరిస్థితి బాగు చేస్తాం, రెండేళ్లకాలంలో నాలుగైదు వేల మెగా వాట్లను యాడ్ చేస్తామంటే అక్కడ పెద్దలు జానారెడ్డి గారు నమ్మలేదు. అలా చేస్తే అద్భుతమే, కానీ అలా చేయలేం, ఇంపాజిబుల్ అన్నారు. ఈరోజు చేశామా లేదా అని నేను వారిని అడిగాను. 23 జిల్లాలున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చిన దాని కంటె కూడా ఈ సంవత్సరం ఒక ఐదు వందల మెగావాట్ల లోడు ఎక్కువ వచ్చింది. అయినప్పటికీ, రెప్పపాటు కూడా పోకుండా కరెంటు ఇచ్చాం. పంటలు పండాయి. మార్కెటింగ్ మరియు వ్యవసాయ శాఖల మంత్రులు ... ఆ ధాన్యాన్ని ఎలా కొనాలో అర్థం కాక కలెక్టర్లతో కాన్ఫరెన్సులు పెట్టి, వాళ్లు క్రిందా మీదా పడే పరిస్థితి ఉంది. 40లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యం ఈరోజు మార్కెట్లోకి వస్తోంది. చాలా సంతోషం. ఒకప్పుడు మన ఈనాడు పేపర్ వాళ్లు ... ధాన్యాగారం మనదే అని రాశారు. ఒకనాడు దారిద్ర్యంతో కొట్టుక చచ్చిన తెలంగాణ ఈరోజు ధాన్యాగారం అయిందంటే మనం గర్వపడాలి, సంతోషపడాలి. కొత్త రాష్ట్రంలో మంత్రులు కష్టపడ్డారు. ఇరిగేషన్ మినిస్టర్ గారు ప్రాజెక్టుల దగ్గరకెళ్లి పడుకొని కష్టం చేస్తే, ఈరోజు ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 4.5లక్షల ఎకరాల అడిషనల్ ఆయకట్టును తెచ్చుకోగలిగాం. పంట పండుతోంది. మీడియం ఇరిగేషన్‌లో కొత్త ప్రాజెక్టులు కట్టడం వల్ల ఆదిలాబాదు జిల్లాలో 70వేల ఎకరాల అడిషనల్ ఆయకట్టు రాగలిగింది. ఈవిధంగా మంత్రులు, అధికారులు కష్టపడి పని చేసిన మూలాన, ఐదున్నర లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు వచ్చి ఇంత దిగుబడి వచ్చింది.

అధ్యక్షా, నేను మొదటి నుంచి చెబుతున్నట్లుగా నాకు ఆత్మ విశ్వాసం పాలు ఎక్కువ. కొంత ambitious గా పోయినా నాకు ఆత్మ విశ్వాసం ఎక్కువ. అదెందుకో మరి సక్సెస్ కూడా అవుతోంది. ఈరోజు మోదీగారు ఒరిస్సాలో కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు, ప్రధానమంత్రి గారి స్టేటుమెంటు శుభసూచకం. బ్యాక్‌వర్డ్ కమిషన్‌కి చట్టబద్ధత ఇచ్చిన చర్చలో, ప్రధానమంత్రి గారు బిజెపి నేషనల్ ఎగ్జిక్యూటివ్ మీటింగులో interfere అవుతూ, ముస్లింలలో ఉన్న backwardness ని పరిగణనలోకి తీసుకోవాలని పాలసీ డెసిషన్‌గా చెప్పారు. నేను అసెంబ్లీలో మాట్లాడుతున్నపుడు ఈ వార్త అక్కడ రాలేదు. పాపం మిత్రులు అక్కడ సస్పెండ్ అయి బయటకి పోయారు. రామచంద్రరావు గారికి నేను రిక్వెస్టు చేస్తున్నాను. ఇది పెద్దల సభ. ఇక్కడ సస్పెన్షన్స్ చేసుకోవడం సంప్రదాయం కాదు. మీరు వాకౌట్ చేయకండి. మీరు నా మాట విని బయటకు పోయి ఫోన్ చేసి నా మాట నిజమేనా అని తెలుసుకొని రండి. చర్చలో పాల్గొనమని

కోరుతున్నాను. You are a learned advocate. You know much. మన wave length లో ప్రైమ్ మినిస్టర్‌గారు కూడా చెప్పారంటే మన ప్రతిపాదనలో ధర్మం ఉంది. కాబట్టి అది తప్పకుండా విజయం సాధిస్తుంది. మంచి లాభం జరిగే ఆస్కారం ఉంటుంది. నా ప్రార్థన ఏమంటే దీని మీద ఎక్కువ తర్జన భర్జన చేయకండి, ఇదొక మంచి కార్యక్రమం.

గిరిజనులకు రిజర్వేషన్ పెరుగుతోంది. ఇక్కడ రెండు విషయాలు చెప్పవలసిన బాధ్యత నా మీద ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం మన దగ్గర గిరిజనుల సంఖ్య 9.08శాతంగా ఉంది. కానీ మనం రిజర్వేషన్ పది శాతం పెట్టాం. కారణం ఏమంటే – ఇంకా రెండు, మూడు కులాలున్నాయి. ఆంధ్ర ప్రాంతంలో బోయ కులస్తులను యస్టీ జాబితాలో చేర్చారు. మన వాళ్లను మాత్రం చేర్చలేదు. మన దగ్గర కాయిత లంబాడీ/ కొప్పు లంబాడీలని ఉంటారు. వీళ్లు కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రాంతాలలో ఉంటారు. వీళ్లకి సంబంధించి చాలా తక్కువ జనాభా ఉంటుంది. వీళ్లు గతంలో యస్టీ జాబితాలో ఉన్న వాళ్లే, కానీ తీసేశారు. యస్టీ జాబితాలో ఉన్న మమ్మల్ని అన్యాయంగా తీసేశారు కాబట్టి దయచేసి మమ్మల్ని మళ్లీ యస్టీలలో కలపండని వాళ్లు కూడా రిక్వెస్టు చేస్తున్నారు. ఆ రెండు కులాలతోబాటు మాలి అనే కులం ఒకటుంది. ఆదిలాబాదు జిల్లా ఈశాన్య ప్రాంతంలో కాగజ్‌నగర్, బెల్లంపల్లి ప్రాంతాలలో వీళ్లుంటారు, వీళ్లు పిడికెడు మంది మాత్రమే ఉంటారు. ఈ మూడు కులాలు కలిపితే రిజర్వేషన్ పది శాతం సరిపోతుంది. ఆ ఉద్దేశంతోటే పది శాతం ప్రపోజ్ చేశాం. మాకు వేరే దురుద్దేశాలు ఏమీ లేవు. ఈ మూడు కులాలను కలిపితే సరిపోతుందని చెప్పి పది శాతం ప్రపోజ్ చేశాం.

సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం మన దగ్గర ముస్లిం జనాభా 14శాతం పైచిలుకు ఉన్నారు. సుధీర్ కమిషన్ రిపోర్టు ప్రకారం 9.68శాతం ఉన్నారు. నూటికి నూరు శాతం ముస్లిం కమ్యూనిటీకి మేము రిజర్వేషన్ పెట్టలేదు. అందులో కొంత మంది ధనవంతులున్నారు. కొన్ని వర్గాలను మినహాయించి 12శాతం ఖరారు చేసుకున్నాం. ఇంతకంటే ఎక్కువ వివరాలేమీ లేవు. ఇందులో controversy ఏమీ లేదు. గౌరవ శాసనసభ సభ్యులు దీన్ని పాస్ చేసి ఉన్నారు. బిజెపి వాళ్లు బయటకి పోయిన తర్వాత మిగతా సభ అంతా కూడా దీన్ని యునానిమస్‌గా పాస్ చేయడం జరిగింది. ఏవైనా డౌట్స్, క్లారిఫికేషన్స్ అడిగితే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. క్లారిఫికేషన్స్ తీసుకొని ఈ బిల్లుని పాస్ చేయాలని కోరుతున్నాను.

ఇంకొక మాట కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకరావాలి. లాస్ట్ టైము కౌన్సిల్‌లో ఒకమాట చెప్పాను. మళ్లీ మనవి చేస్తున్నాను, because I want to place this on record of the House. నేను చెప్పేది చాలా హిస్టారికల్ మాట. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచింది. ఆనాడు జనాభా 30కోట్లుంటే, ఈరోజు 130కోట్లకి పెరిగింది. Four folds పెరిగింది. అక్షరాస్యత పెరిగింది. ప్రజల అవగాహన శక్తి పెరిగింది. యాస్పిరేషన్స్ పెరిగాయి. ఒకప్పుడు మౌనంగా ఉన్న ప్రజలు మా హక్కులేవీ అని అడుగుతున్నారు, మాకు రావాలని అడుగుతున్నారు. మనందరికీ తెలుసు, మన రాష్ట్రంలో కూడా నక్సలైట్ ఉద్యమం వచ్చింది. పోరాటాలు జరిగాయి. దేశంలో అక్కడక్కడ ఇంకా నక్సలైట్ ఉద్యమం ఉంది, అది ఇంకా పూర్తిగా సమసిపోలేదు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 70 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత దేశంలో, ప్రజాస్వామ్యంలో పరిణతి రావాలి. మెచ్యూరిటీ లెవెల్స్ పెరగాలి. ఇంకా ఈ చట్టాలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధీనంలో పెట్టుకోవడం అంత తెలివైన పని కాదు. హర్యానాలో జాట్స్ ఉద్యమం చేశారు, దేశ రాజధానికి మంచినీళ్లు బంద్ అయ్యాయి. అక్కడ బిజెపి గవర్నమెంటు ఉంది. చాలా ఇబ్బంది జరిగింది. రాజస్థాన్‌లో గుజ్జర్లు, జాట్లు ఆందోళనలు చేశారు. రైలు పట్టాలు తీసేశారు. 20, 25 రోజులు రాజస్థాన్‌లో ఆ పర్టిక్యులర్ రూట్లో రైళ్లు బంద్ అయ్యాయి. ఈరోజు రాజస్థాన్ ముఖ్యమంత్రిగారు 65శాతం రిజర్వేషన్ కావాలని చట్టం చేసి, తీర్మానం చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి పంపించారు. కానీ అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దగ్గర పెండింగులో ఉంది. హర్యానా నుంచి అటువంటి ప్రతిపాదన వచ్చే పరిస్థితి ఉంది. ప్రధానమంత్రి సొంత రాష్ట్రం గుజరాతులో పటేళ్లు ... మాకు కూడా రిజర్వేషన్స్ కావాలని ఉద్యమిస్తున్నారు. నేను కేంద్ర ప్రభుత్వానికి చేసే మనవి ఏమంటే – 70 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత రాష్ట్ర పరిధిలో ఉండే ఉద్యోగ, ఉపాధి, విద్యా అవకాశాలు ఆయా రాష్ట్రాలకు అప్పగించినట్లయితే, వాళ్ల రాష్ట్రంలో ఉండే సామాజిక స్వరూపాన్ని అనుసరించి, సోషల్ కాంపోజిషన్‌ని అనుసరించి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయాలు తీసుకుంటాయి. ఎటువంటి కంట్రోవర్సీ ఉండదు.

మన ముందు ఒక ఉదాహరణ ఉంది. మాదిగ వర్గానికి చెందిన మన మిత్రులు, మన రాష్ట్రంలో ఉన్న సోదరులు ... మాకు కొంత అన్యాయం జరిగింది, మాకున్న రిజర్వేషన్‌లో వర్గీకరణ కావాలని కోరారు. చాలా పెద్ద పోరాటం జరిగింది. ఆవిషయం మనందరికీ తెలిసిందే. మనందరమూ కూడా దాన్ని సమర్థించిన వాళ్లమే.

శాసనసభ, శాసన పరిషత్‌లో యునానిమస్‌గా తీర్మానం చేసి పంపించాం. కానీ అది ఢిల్లీలో పెండింగులో ఉంది. మన అవసరం మనం గుర్తించాం. ఆరోజున్న రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసి కొంత కాలం అమలు కూడా చేసింది. కానీ కోర్టు కొట్టేసింది. ఉత్తరాది రాష్ట్రాల వాళ్లు ఒప్పుకోవడం లేదు. కాబట్టి better for the Government of India is...... ఇక్కడ మనకి వర్గీకరణ అవసరం ఉంది, మనకి ఫ్రీడం ఇస్తే దాన్ని ఇంప్లిమెంటు చేసుకుంటాం. ఇక్కడ యునానిమిటీ ఉంది, ఎవ్వరికీ అభ్యంతరం లేదు కాబట్టి రాష్ట్రంలో యునానిమిటీ ఉన్న విషయాలను రాష్ట్రం అమలు చేసుకుందామంటే కూడా ఇప్పుడున్న పద్ధతుల్లో అది సాధ్యం కావడం లేదు. కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి నేను అప్పీల్ చేస్తున్నాను. మన రికార్డులో ఉండాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే 70 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం ఇంకా ఇటువంటి విషయాలను కేంద్రం తన పరిధిలో పెట్టుకోవడం కరెక్టు కాదు. రాష్ట్రాలకు ఇవ్వాలని నేను డిమాండు చేస్తున్నాను. 23వ తారీఖున ప్రధానమంత్రి గారు నీతి ఆయోగ్ మీటింగును ఏర్పాటు చేశారు. దాంట్లో దీని గురించి పెద్ద ఎత్తున అప్పీల్ చేస్తానని మనవి చేస్తున్నాను. Further clarifications ఏవైనా అవసరమనుకొని గౌరవ సభ్యులు అడిగితే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. క్లారిఫికేషన్స్ తీసుకొని యునానిమస్‌గా ఈ బిల్లుని పాస్ చేయాలని గౌరవ సభ్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: Now, discussion on the Bill. గౌరవ యల్‌ఓపి గారు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: (శాసనసభ నియోజకవర్గం) థ్యాంక్యూ ఛైర్మన్ సార్. ఈరోజు మీ అనుమతితో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్‌రావు గారు సభలో హిస్టారికల్ బిల్లును ప్రవేశపెట్టారు. Social, economical, educational backwardness లో ఉన్న ముస్లిం బిసి–ఇ కేటగిరీ వాళ్లకి 4శాతం ఉన్న రిజర్వేషన్‌కి అదనంగా 8శాతం పెంచి మొత్తం 12శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి ఉద్దేశించిన బిల్లును ప్రవేశపెట్టారు. ట్రైబల్స్‌కి ఈ రాష్ట్రంలో 6శాతం రిజర్వేషన్ ఉండేది. వాళ్లకి కూడా మరొక 4శాతం పెంచి మొత్తం 10శాతం రిజర్వేషన్ పెట్టి ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు నేను కాంగ్రెస్ పార్టీ తరఫున దానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, క్లారిఫికేషన్స్ మాత్రమే అడగాలని అన్నారు. కానీ ఒకసారి చరిత్ర చెప్పే అవకాశం ఇస్తే బాగుంటుంది. ఉద్యమంలో ఉన్నపుడు తమరి ఇంటికి వచ్చినపుడు నేను కూడా చర్చలో పాల్గొన్నాను. అన్నా, మీరు 12శాతం ఎలా చేయగలుగుతారు, మేము 5శాతం పెట్టి 4శాతం అమలు చేస్తున్నామని అన్నాను.

آپ نے مجھے صبح صبح دودھ پلایا۔ تو اس پر بھی آپ کا اور ہمارا کافی discussion ہوا۔ میں بولا کہ نہیں، چائے پینے کے بجائے دودھ پی لو بولے۔

బహుశా మీకు కూడా జ్ఞాపకం ఉండే ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకి సంబంధించి మాకు కొన్ని డౌట్స్ ఉన్నాయి. ఆ డౌట్స్‌ని మీకు చెబితే, ఎక్స్‌పర్ట్స్‌తో చర్చించి క్లియర్ చేసుకునే అవకాశం మీకుంటుంది. ఎందుకంటే ఇది రాజ్యాంగపరంగా, న్యాయపరంగా ముడిపడి ఉన్న విషయం. ఏదో రాజకీయంగా ఏదో భాష మాట్లాడుకోవడం కాదు. ఒక్కొక్క పాయింట్ లీగల్‌గా ముడిపడి ఉంది.

గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియంది కాదు. 1994లో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వాలనుకున్నపుడు, విజయభాస్కర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జీ.ఓ.నెం. 30 జారీ చేయడం జరిగింది. ఆ జీ.ఓను జారీ చేసి ముస్లింలు, కాపు, తెలగ, బలిజ, ఒంటరి వంటి 14 కులాలకు సంబంధించి రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. దాని తర్వాత నాలుగు మాసాలలో గవర్నమెంటు మారిపోయింది. టిడిపి ప్రభుత్వం వచ్చింది. యన్‌టిఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత 8 మాసాలలో ముఖ్యమంత్రి మారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావడం జరిగింది. 1994లో ఈ రిజర్వేషన్ ఇష్యూ, జస్టిస్ పుట్టుస్వామి కమిషన్ ఏర్పాటు చేసి, ఎంత వరకు రిజర్వేషన్ ఇవ్వవచ్చో రికమెండ్ చేయమని చెప్పారు. దురదృష్టం ఏమంటే, అప్పుడున్న టిడిపి ప్రభుత్వం పుట్టుస్వామి కమిషన్‌కి ఆరుసార్లు ఎక్స్‌టెన్షన్ ఇచ్చింది.

عدالتوں میں تاریخ ملتی۔ کیس کا بہت آہستہ سے فیصلہ ہوتا۔ اسی طرح سے کمیشن کو بھی چندرا بابو نائیڈو نے چھ بار extension دیا۔

2004లో మా మ్యానిఫెస్టోలో ముస్లింలకు 5శాతం రిజర్వేషన్ ఇస్తామని పెట్టాం. మా ప్రభుత్వం వచ్చింది. టిఆర్‌యస్ పార్టీ కూడా మాతో కలిసి పోటీ చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 56రోజుల్లో 5శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. అయితే వెంటనే బిజెపి, ఆర్‌యస్‌యస్ వాళ్లు కలిసి హైకోర్టులో దాన్ని ఛాలెంజ్ చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి చీఫ్ ఆఫ్ ది బెంచ్‌గా ఉండేవారు. ఆయన ఆధ్వర్యంలో ఆర్గ్యుమెంట్స్ జరిగినపుడు మూడు క్వశ్చన్స్ వేశారు. ఒకటి – ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ అన్నారు, ఇది మత ప్రాతిపదికన ఇచ్చినట్లవుతుంది, మీరు ముస్లింల వెనుకబాటుతనాన్ని చూపించలేదన్నారు. రెండు – ప్రస్తుతం మొత్తం రిజర్వేషన్ 46శాతం

ఉంది, ముస్లింలకు 5శాతం ఇస్తే అది 51శాతం అవుతుంది. సుప్రీంకోర్టులో ఇందిరాసహానీ కేసులో జస్టిస్ జీవన్‌రెడ్డి గారి బెంచ్ ఇచ్చిన జడ్జిమెంటుకి వ్యతిరేకంగా ఒకశాతం పెంచారన్నారు. మూడు – మీరు బిసి కమిషన్‌ని వేయకుండా, మైనారిటీ కమిషన్ ఇతర కమిషన్ల రిపోర్టుల ఆధారంగా మీరు జీఓ ఇచ్చారు, ఈ జీఓని స్ట్రక్ డౌన్ చేస్తున్నాం, ఈ జీఓ చెల్లదు, మీరు మళ్లీ అధ్యయనం చేసుకొని రండన్నారు. అప్పుడు మేము ఏమన్నామంటే – సార్, బిసి కమిషన్ ఆల్‌రెడీ ఉంది, కానీ 9 ఏళ్లలో ఒక్క రిపోర్టు కూడా ఇవ్వకుండా వెళ్లిపోయారు, మళ్లీ బిసి కమిషన్ అంటే ఏళ్లు పడుతుంది కదా అన్నాం. అప్పుడు ఆయన ఏమి డైరెక్షన్ ఇచ్చారంటే – బిసి కమిషన్ వేయండి, ఆరు మాసాలలో రిపోర్టు ఇవ్వమని అడగండన్నారు. జస్టిస్ సుబ్రహ్మణ్యం కమిషన్ వేశాం. వాళ్లు సర్వే చేసిన తర్వాత రిపోర్టు ఇస్తే, జస్టిస్ బిలాల్ నజ్కీ బెంచీలో ఉన్న ఐదుగురు జడ్జీలు కొన్ని అంశాలను స్ట్రక్ డౌన్ చేశారు. అంత లోపల 2007లో బిల్లు పాసైంది. నేను అసెంబ్లీలో ఆ బిల్లు మీద మాట్లాడడం జరిగింది.

**4.40 సా.** 2007వ సంవత్సరంలో శాసనసభలో మాట్లాడుతూ, మత పరంగా కాకుండా ముస్లింలలో ఉన్న సయ్యద్, పటాన్, మొగల్, అరబ్, ఇరానీ, షియా, నవాయత్, మైమన్ లాంటి అందరినీ కూడా తీసేసిన తరువాతనే ఇప్పుడున్న ముస్లింలలో వృత్తి పరంగా ఉన్నటువంటి దోబీ, హజ్జామ్, కసాబ్, కైలైగర్, తురుక కాసీ,

دھوبی، حجام، قصاب، اسی طرح قلعی گر، ایسے ہی پتھر پھوڑنے والے لوگ، دباک، نکسل علاقوں میں ریچھوں کو کھلانے والے، سانپوں والے سید صاحب، بندروں کو کھلانے والے مدار صاحب۔۔۔

అలాంటి మదారి వారిని కూడా కలిపి ఒకటిగా చేసి శ్రీ పి.ఎస్. కిషన్ ద్వారా 4శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి, మా మిత్రులు శ్రీ ఎన్. రామచంద్ర రావు గారికి మనవి చేస్తున్నాను. ఇది మత పరంగా కానే కాదు. ఎందుకంటే, ఇది పూర్తిగా upper caste ముస్లింలుగా ఉన్న వారిని తీసేసి, కేవలం వృత్తి పరంగా ఉన్న ముస్లింలకే ఈ రిజర్వేషన్ ఇస్తున్నాము.

SRI K. CHANDRASEKHAR RAO: Chairman Sir, I am once again reiterating to the Hon'ble Leader of the Opposition. ఇది 100శాతం ముస్లిం రిజర్వేషన్ కాదండి. గౌరవ ప్రధాన మంత్రి గారు ఈరోజు ఏదైతే ఒరిస్సాలో చెప్పారో exactగా అదే స్పిరిట్‌తోని, ఇందాక ఎల్ఓపి గారు చదివినటువంటి సయ్యద్, పటాన్, మొగల్, అరబ్, ఇరానీ, షియా ఇమామి, ఇస్లామిక్ కాజా, గుటేహీ, జనవాయత్, మైమన్, నవాయత్ లాంటి వారందరినీ కూడా ఓ.సి.లుగా పరిగణించాము, వీరిని తీసుకోలేదు. These are the excluded lot. వీరందరూ రిజర్వేషన్‌కి అర్హులు కారని, వీరు పోనూ, ఎల్.ఓ.పి. గారు ఇప్పుడు ఎవరినైతే చెప్పినారో గుడ్డేలుగులు ఆడించే వారు, పాములు ఆడించే వారు, తురుకకాసీ లాంటి వారు ఎవరైతే కూ కష్టంగా బ్రతుకుతున్నారో వారు మాత్రమే, నిజంగా ఎవరైతే రిజర్వేషన్‌కి అర్హత ఉన్నారో వారిని మాత్రమే తీసుకుంటున్నాము. అప్పుడు కాంగ్రెస్ పార్టీ వారు పెట్టినట్లే ఇప్పుడు ఈ బిల్లును కూడా అదే పద్ధతిలో పెట్టినాము. ఇది కేవలం social backwardness, economical backwardness మీద ఆధారపడి పెట్టిందే తప్ప, మతంమీద ఆధారపడి పెట్టింది కాదు. గౌరవ ఎల్.ఓ.పి. గారు చెప్పింది 100శాతం కరెక్ట్. ఈ బిల్లు కూడా అదే పద్ధతిలో ఉంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే 2010లో మార్చి 25 నాడు సుప్రీంకోర్టులో Chief Justice of India, Sri Justice Bala Krishnan గారి ఆధ్వర్యంలో ఈ రిజర్వేషన్‌పై చర్చ జరిగింది. అది కూడా ఇద్దరు దోబీల మీద చర్చ జరిగింది.

تو مسٹر ہریش سالوے جی، چیف جسٹس آف انڈیا نے کہا کہ کیا آپ recognize کر رہے ہیں کہ مسلمان دھوبی بھی ہے؟ تو ہمارے ایڈوکیٹ نے کہا کہ ہے صاحب، لیکن اسلام میں مساوات ہے۔ ان کے پاس equality ہے، لہذا ان کے پاس یہ چھوت چھات کا معاملہ نہیں ہے۔ اسی لئے میں objection کر رہا ہوں۔ تب چیف جسٹس آف انڈیا نے کہا کہ وہ ایک خانگی معاملہ ہے۔ کس مذہب پر چلنا آدمی کا اپنا ذاتی معاملہ ہے۔ آپ یہ بولو کہ دو دھوبی۔۔۔

ఇద్దరు వాషర్ మెన్‌లు ఒకటే కమ్యూనిటీకి చెంది ఒకటే దోబీ ఘాట్‌లో బట్టలు ఉతుకుతున్నారు, ఒకటే కాలనీలో నివసిస్తున్నారు, వారి పిల్లలు ఒకటే పాఠశాలలో చదువుతున్నారు. కేవలం ప్రేయర్ సమయంలో ఆయన మసీద్‌కు పోతున్నాడు, ఈయన మందిర్‌కి పోతున్నాడు మిగిలిన సమయమంతా ఒకటే చోట గడుపుతున్నప్పుడు ఒకరిని Backward Class అని, మరొకరిని Forward Casteకి చెందిన వాడని చూడడం injusticeగా ఉందని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారు సుప్రీంకోర్టు అడ్వకేట్ గారిని అడిగినప్పుడు ఆయన కూడా దానిని సమర్థించిన తరువాతనే మనకు ఇక్కడ ఇచ్చిన అనిల్ దావే గారి seven judges benchలో నలుగురు వ్యతిరేకంగా, ముగ్గురు సపోర్టుగా ఇచ్చిన తరువాత దానిమీద సుప్రీంకోర్టు టెంపరరీగా స్టే ఇచ్చి 2007 Actని continue చేసి, మనం ఇచ్చినటువంటి 14 వర్గాలకి కంటిన్యూ చేయమని చెబుతూ ఇతరులకు సంబంధించి స్టే ఇచ్చారు. కాబట్టి, అది కంటిన్యూగా 2010 నుండి ఇప్పటి వరకు నడుస్తోంది. ప్రభుత్వం

కూడా ఇప్పుడు ఉన్నటువంటి 4శాతం రిజర్వేషన్స్‌కి అదనంగా 8శాతం తీసుకువస్తున్నామని అంటున్నారు. కానీ, మాకు కొన్ని డౌట్స్ ఏమున్నాయంటే – గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ 90శాతం ఉన్నారని అంటున్నారు. ప్రభుత్వం మొదలు శ్రీ సుధీర్ కమిటీ వేసింది. కానీ, ఎంక్వైరీ క్రింద వేసే దానికంటే, జుడీషియల్ కమిటీగా వేసేదుంటే, ఇప్పుడు రాములు కమిషన్‌ను ఏ సెక్షన్ ప్రకారం వేశారో, ఆ ప్రకారంగా వేసి ఉంటే ఇంత సమయం వృథా కాకపోయుండేది, ఇమీడియట్‌గా అయిపోతుండేది. కానీ, కొంతమంది సలహాలు ఇచ్చినప్పుడు, నూతన ప్రభుత్వం ఉంది, బహుశా ఎవరు ఏమి చెప్పినారో మీరు సుధీర్ కమిటీగా స్టడీ కమిటీ వేసినారు. ఆయన కూడా స్టడీ చేసినారు. కానీ, ఇందులో సమస్య ఏముందంటే, సుధీర్ కమిటీ ఏమన్నదంటే 12శాతంలో ఉన్నటువంటి సయ్యద్, పటాన్, మొగల్, అరబ్, ఇరానీ, షియా ఇమామి లాంటివారు 3శాతం పోయిన తరువాత 12 శాతం బదులు 9శాతం చేస్తే బాగుంటుందని సుధీర్ కమీషన్ ఇచ్చింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం బి.సి. కమీషన్ ఇచ్చిన రిపోర్టు బుక్‌లో పేజి నెంబర్ 51లో ఏమంటుందంటే, "therefore, I strongly recommend to provide additional 6% reservations to these sections of the people who are socially and economically backward under BC 'E' Category"కి సిఫార్సు చేస్తున్నామని కమీషన్ ఇచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియంది కాదు. 2004 నుండి 2010 వరకు ఈ విషయంలో నేను చాలా కష్టపడ్డాను. ఇప్పటికే భారతీయ జనతా పార్టీ సోదరులు ఈ విషయంపై కోర్టులో ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. సుధీర్ కమీషన్ 9శాతం సిఫార్సు చేసింది. అధికారికంగా ఉన్నటువంటి బి.సి. కమీషన్ 10శాతం అని సిఫార్సు చేస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి ఉద్దేశంతో 12శాతం రికమెండ్ చేస్తున్నారు. కానీ, ప్రభుత్వానికి కమీషన్ ఇచ్చిన దానికంటే తగ్గించే అధికారం ఉంది. కానీ, కమీషన్ ఇచ్చిన దానికంటే పెంచే అధికారం నాకు తెలిసినంతవరకు అయితే లేదు. బహుశా ఉంటే క్లారిఫికేషన్‌లో ప్రభుత్వం క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

అలాగే ప్రభుత్వమే 9.08శాతం ట్రైబల్స్ తెలంగాణలో ఉన్నారని అంటుంది. కానీ, ట్రైబల్స్‌కి 10శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని అంటున్నారు. అంటే, పాపులేషన్ కంటే ఎక్కువగా ఇస్తున్నామని అంటున్నారు. తరువాత కాయిత లంబాడీలను, బోయలను advanceగా ఇందులో include చేస్తామని ప్రభుత్వం అంటుంది. కానీ, బిల్లులో మాత్రం అలాంటిది లేదు. కాబట్టి, బిల్లులో పెట్టింది మాత్రమే కోర్టులో టెక్నికల్‌గా ఛాలెంజ్ చేస్తారు. కానీ, శాసనసభలో, శాసన పరిషత్తులో చెప్పింది ఓరల్‌గా పోతుంది. అది కేవలం ఓరల్ కమిట్‌మెంట్ బిల్లులో లేదు. కోర్టులో బిల్లు మీదనే మాట్లాడుతారు. అదనంగా వీరి, వీరిని కలుపబోతున్నామని ఈ బిల్లులో ప్రభుత్వం ఎక్కడా కూడా చూపించలేదు, క్లారిటీ లేదు. కాబట్టి, దీనిలో కూడా ప్రమాదం ఉంది. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం సరిపోతారని అంటున్నారు. కానీ, 2011 సెన్సెస్ ప్రకారం 9.08 ఉంది కాబట్టి సాంకేతికంగా ఇందులో సమస్య వస్తుంది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. Any bill, any State Government in the Country. మనం బిల్లుని తీసుకొనిపోతే, ఎప్పుడూ కూడా ప్రెసిడెంట్ అస్సెంట్ ఇవ్వడం గానీ, Straight away accept చేయడం కానీ జరగదు. చరిత్రలో ఎప్పుడూ లేదూ, ఉండదు కూడా. ఇది కూడా ఉండదు. I am so happy ఈరోజే ఇక్కడ మనం చర్చించడం, ఈరోజే ప్రధానమంత్రి గారు అక్కడ మాట తీసుకోవడం అంటే, మనకు చాలా తోవ దగ్గర పడ్డది. దానిని మనం పాజిటివ్‌గా తీసుకోవచ్చు. బహుశా మన ఆత్మ విశ్వాసం, ఘడియ మంచిగా ఉన్నట్లు ఉంది. ఇదే రోజు co-incident కావడం చాలా సంతోషం. ఎల్.ఓ.పి. గారికి నేను చెప్పేదేమంటే – In principle the Government of India దీనిని facilitate చేయడానికి ఒప్పుకుంటుందా? ఒప్పుకోదా is the point. ఆ పాయింట్ తరువాత ఏమౌతుందని అంటే, right now Land Acquisition Act ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చింది. రాష్ట్రాలకు మేము అనుమతి ఇస్తున్నాము, రాష్ట్రాలుగా మీరు కొంత మార్పులు, చేర్పులు చేసుకోమని అన్నారు. అన్నప్పుడు మనం యాక్టు పాస్ చేసుకొని, తీసుకొని పోయాం. దానికి వారు ఇప్పుడు కొన్ని మాడిఫికేషన్స్ చెబుతున్నారు. చెబితే ఏమి చేయవలసి వస్తుంది, ఒకరోజు కొరకు మళ్లీ హౌజ్ పెట్టుకోవాలి. దీని లాగానే మళ్లీ పాస్ చేసుకొని తీసుకొని పోవాలి. అప్పుడు ఆటోమేటిక్‌గా వారు అస్సెంట్ పంపిస్తారు. అది final shapeకి వస్తుంది.

అలాగే ఎల్.ఓ.పి. గారు, దయచేసి సుధీర్ కమీషన్ రిపోర్టు చూడాలి. అందులో basicగా 9 to 12 per cent అని ఉంది. వీళ్లేదో 10శాతం అని చెబుతున్నారు. But Government has all rights whatever we feel we can do. ప్రభుత్వానికి లిబర్టీ ఉంటుంది. ఆయన చెప్పిన దానికంటే తక్కువ చేస్తే తప్పు, కానీ ఎక్కువ చేస్తే తప్పు ఉండదు. దానికి ఆధారం ఏమంటే, కరెక్ట్‌గా ఎల్.ఓ.పి. గారు చెప్పినట్లే సమగ్ర కుటుంబ సర్వేనే. సమగ్ర కుటుంబ సర్వేలో చూసుకుంటే మన రాష్ట్రంలో ముస్లిం పాపులేషన్ 14శాతం

దాటుతోంది. కాబట్టి, ఆ 2.0 చిల్లర శాతం మినహాయించి పేదరికం ఎక్కువ ఉందని 12శాతం మనం పెట్టుకున్నాము. That we will justify. అయినప్పటికీ, నేను ఒక మాట మనవి చేసేదేమంటే – ఖచ్చితంగా యథాతదంగా మన బిల్లు అప్రూవ్ కాదు. In principle the Government of India is open to consider our Bill. Further, today itself, while participating in the National Executive Council meeting of the Bharatiya Janatha Party held in Bhuvaneshwar, the Hon'ble Prime Minister of India, Sri Narendra Modi garu is categorically made it clear, as such I have every hope and confidence that this Bill will be considered by the Government of India. కాబట్టి, మనకు మార్గం సుగమం అవుతుంది. అన్నప్పుడు వారు ఏమి చెబుతారంటే, ఇగో ఇట్ల గాదు ఇట్ల, ఇట్ల గాదు ఇట్ల అని చెబుతారు. ఖచ్చితంగా మనం బ్యాక్ రావాల్సిందే. చట్టం చేసుకొని పోతనే మాట్లాడుతారు. ఇప్పుడు ఒక బేస్‌మీద ఒక చట్టం చేసుకుంటున్నాము. దానిమీద ఏమేమి చెబుతారు, ఏమి సంగతి అనేది definitely, the Government of India will agree for our proposal to increase the reservations to these sections of the people. మళ్లీ కూడా మనం ఇంకో తీర్మానం చేయాల్సి ఉంటుంది. మొదటి స్టేప్‌లో ఇది అంగీకరించమని, రెండవ స్టేప్‌లో ఒకవేళ దీనికి అంగీకారం ఉంటే 9th Scheduleలో చేర్చమని కూడా మనం తీర్మానం చేయాల్సి వస్తుంది. తమిళనాడు విషయంలో కూడా అట్లే జరిగింది. మన విషయంలో కూడా అట్లే జరుగుతది. ఆ టైమ్‌లో కూడా ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సి ఉంటే ఖచ్చితంగా చేసుకొని పోవాల్సి వస్తుంది, it can not be final. In totalగా మనం తీసుకుపోయింది వారు సాధారణంగా accept చేయరు, ఇటువంటివి వందల కేసులు వస్తవి. కాబట్టి, ఈ వ్యవహారం కేంద్ర హోంశాఖకి వెళుతుంది. హోంశాఖ వారు న్యాయ శాఖకి పంపిస్తారు. న్యాయశాఖ నుండి మనకు వస్తుంది. మనకు ఇప్పటికే కొంత ఆలస్యం అయింది. ఎందుకంటే సుధీర్ కమీషన్ రిపోర్టు, మళ్లీ బి.సి. కమీషన్ రిపోర్టు తీసుకోవాల్సి వచ్చింది. మనం తొందరగా expeditiousగా తీసుకొనిపోతే, వారు ఏమి మార్పులు, చేర్పులు చేస్తరో తెలిస్తే దానిని బట్టి మనం ముందుకుపోయే ఆస్కారం ఉంటుంది. ఒప్పుకుంటాం, మాడిఫికేషన్స్ తీసుకొని రమ్మంటే quickest possible timeలో తీసుకొనిపోదాం. ఒప్పుకోమంటే అందరం కలసి యుద్ధం చేద్దాం. ఆ విధమైన పద్ధతి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఈ బిల్లు శాసనసభలో పాస్ అయింది, ఇక్కడ కూడా పాస్ అవుతుంది. పాస్ అయినాక యాక్ట్ అవుతుంది. యాక్ట్ కాగానే దాని ఇంప్లిమెంటేషన్ ఆ దినం నుండే మొదలుకావాలి కదా. లేదు ఇది 9వ షెడ్యూల్‌లోకి పోయేదుంది, దీనిని కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖకి, న్యాయశాఖకి పంపిస్తామంటే, ప్రభుత్వం ఇచ్చిన బిల్లులో ఎక్కడా కూడా 9వ షెడ్యూల్ అని లేదు. టెక్నికల్‌గా 9వ షెడ్యూల్‌లేనే లేనప్పుడు మనం 9వ షెడ్యూల్ అని ఎట్లా అనుకుంటాము. ప్రభుత్వం, మేము మాట్లాడింది రికార్డులో ఉంటుంది. కానీ, టెక్నికల్‌గా 9వ షెడ్యూల్ అనే పదం లేదు. 9వ షెడ్యూల్‌లో పెట్టాలనుకున్నప్పుడు ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే మూడు సంవత్సరాలు అయిపోయింది. అయినప్పుడు ఇంక రెండు, మూడు మాసాల్లో ఎలా తీసుకువస్తారు. ఇప్పటికే బి.సి. రిజర్వేషన్ పెంచాలని బి.సి.లు అడుగుతున్నారు. ~~ఈ~~ రాష్ట్రంలో 54శాతం బిసిలున్నారు, వారికి కూడా పెంచాలని ప్రభుత్వమే అంటుంది. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పుడినుండో అంటున్నారు., తమిళనాడు తరహాలో

نا ملنا ڈو کی شکل میں جو ہے، اسی طرح 1994 x 45 کے حساب سے لے جاؤں گا میں---

2011 పాపులేషన్ ప్రకారంగా ఎస్సీలు 16శాతం ఉన్నారు. వాళ్లది పెంచేసి, గిరిజనులది పెంచేసి, సమగ్రంగా నలుగురికి కలిపి ఒకేసారి బిల్లు పెట్టేసి ఉంటే 9వ షెడ్యూల్‌లో ఒకేసారి పెడుతాము. ముస్లింల విషయంలో ఈరోజు ఒకసారి 9వ షెడ్యూల్‌కి వెళ్లాలి, ఎస్సీల కొరకు మరోసారి, బి.సి.లది చేసుకొని మరోసారి 9వ షెడ్యూల్‌కి వెళ్లాలి. అంటే రెండు, మూడుసార్లు 9వ షెడ్యూల్‌కి వెళ్లే బదులు ఈ రెండు, మూడు మాసాల్లో పెద్దగా ఏమీ కాదు. దానిని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలవి అన్నీ కూడా ఒకటేసారి పంపిస్తే ఇప్పుడు అనుకుంటున్నటువంటి మైనారిటీ బిల్లుకు కూడా బలం చేకూర్చినట్లు అవుతుంది.

یہ بارہ فیصد تحفظات کو بھی طاقت مل جاتی۔ آپ کے tribals کو بھی طاقت مل جاتی۔ یہ 9th Schedule میں سب کے بارے میں جارہے ہیں۔ اب کیا ہوگا، difference of opinion ہوگا۔ Backward Class والے بول رہے ہیں کہ ہم کو 52% بول رہے ہیں، 25% دے رہے ہیں، مسلمانوں کو 12% بول رہے ہیں، 12% دے دے رہے ہیں، tribals جو 9.8% ہیں، ان کو دس فیصد دے رہے ہیں، تو ہم Backward Classes والے کیوں نقصان اٹھاتا؟ یہ ان کی سوچ چل رہی ہے۔ میں جو سنا، وہ بتارہا ہوں، فیصلہ کرنا آپ کا کام ہے۔ حکومت آپ چلا رہے ہیں۔ آپ نے وعدہ کیا تھا۔ میں عدالتوں میں پانچ سال گھوما اور وکلاء کے پیچھے پھرا اور پورے کورٹوں میں میں نے ان کی بحث سنی۔ تو اس لحاظ سے میں اپنے تجربہ کے لحاظ سے کہہ رہا ہوں کہ یا تو آپ 9th Schedule جانے کے لئے ایکٹ میں تمام لوگوں کو شامل کرکے 9th Schedule میں جائیے۔ یا یہ پاس ہوتے ہی فوری ایکٹ بن جاتا، ایکٹ بننے کے ساتھ ہی عمل آوری شروع کردیجئے۔ کورٹ کو جانے والے جاتے۔ کورٹ کیا فیصلہ کرتا، سپریم کورٹ جاتے۔

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇప్పుడున్నటువంటి *** అప్పుడు సుదర్శన్ రెడ్డి గారి బెంచ్ ముందు వాదించారు. ఆయన ఈ నాలుగు శాతం రిజర్వేషన్‌కి వ్యతిరేకం. జస్టిస్ బిలాల్ నజ్కీ గారికి ఆయన వ్యతిరేకం. జస్టిస్ అనిల్ దావే బెంచ్‌మీదా ఆయనే. చివరికి హరీష్ సాల్వే తరువాత ఆయనే argument చేశారు I am in the witness box. కాబట్టి, ఆయన వల్ల ఈ రిజర్వేషన్ కాదు. వారు అన్ని కేసులలో మా ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఈ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా పోరాడారు. ఆయన పేరు చెప్పారు కాబట్టి ఆయన చరిత్ర ఒకసారి తమరి ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : షబ్బీర్ సాబ్ ప్రిస్టేజ్‌కి సంబంధించింది, మీరు ఏమి అనుకోవద్దు

میں پھر سے بول رہا ہوں کہ آپ چالاک ہیں تو میں آپ سے بھی زیادہ چالاک ہوں۔ جو ہمارے خلاف لڑا، وہی ہمارا وکیل بنا تو بہت بہتر ہے نہ؟ سب سے زیادہ points وہی جانتے ہیں کہ اس کو کیسے بچا کر چلنا ہے۔ دوسری بات یہ کہ آپ ذرا اپنے الفاظ واپس لو۔ چونکہ وہ ریاست کے Advocate General ہیں، ان کے بارے میں ایسی بات ریکارڈ میں نہیں رہنی چاہئے، یہ مناسب نہیں ہوتا۔ My humble request to you, اس میں prestige کی کوئی بات نہیں ہے۔ یہ میری آپ سے گزارش ہے۔

మిస్టర్ ఛైర్మన్ : షబ్బీర్ అలీగారు, *** గురించి మాట్లాడినటువంటి మాటలు రికార్డులోంచి తొలగించడం జరుగుతుంది.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, ఈరోజు చాలా చారిత్రాత్మకమైన రోజు. భారతదేశంలోని ముస్లిం పేద ప్రజలందరూ కూడా ఇవ్వాళ గుర్తుంచుకోవలసిన రోజు. ఒక్క తెలంగాణలోనే కాకుండా భారతదేశంలో ఉన్న మొత్తం పేద ప్రజలందరూ కూడా ఖచ్చితంగా ఈ బిల్లు గురించి చదివి తమ, తమ రాష్ట్రాల్లో కూడా పెట్టవలసిందిగా కోరే రోజు వస్తుంది. ముఖ్యంగా ఈ బిల్లును తీసుకు రావడానికి ముందు టిఆర్‌యస్ ప్రభుత్వం చాలా శ్రద్ధతో, బాగా ఆకళింపు చేసుకున్న తరువాతనే ఈ బిల్లును తీసుకురావడం జరిగింది.

భారతదేశంలో అనేక కమిషన్స్, కమిటీలు వేయబడ్డాయి. అన్ని కమిటీల కంటే బెస్ట్ కమిటీగా సచార్ కమిటీ చెప్పబడుతోంది. సచార్ కమిటీ వేయడానికి, రికమెండేషన్స్ ఇవ్వడానికి కారణం, ఆరోజున కేంద్ర మంత్రిగా ఉన్న మన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఎందుకంటే, సచార్ కమిటీ వేస్తున్నప్పుడు మన్మోహన్‌సింగ్ గారితో వారు కేంద్ర మంత్రిగా ఉంటూ... ఇవ్వాళ ముస్లింలు భారతదేశంలో ఉన్న అనేక ప్రాంతాలలోనే కాకుండా మా దగ్గర ఎక్కువగా ఉంటారు, వారి యొక్క సంస్కృతి, సంప్రదాయాలు మాకు తెలుసు, వారియొక్క కష్టాలు తెలుసు, ఈ 60 సంవత్సరాలలో ముస్లింలను ఓటు బ్యాంకుగా, ప్రభుత్వాలు పడగొట్టడానికి లేకపోతే నిలబెట్టడానికి మాత్రమే ఉపయోగించుకున్న పాలుకులు, పార్టీలు చాలా అన్యాయం చేస్తున్నాయి, వారిని అణగద్రొక్కుతున్నాయి, వారిని ఇబ్బంది పెడుతున్నాయి. కాబట్టి ఖచ్చితంగా ఈ కమిషన్ ద్వారా వారికి ఒక ఉపశమనం కలగాలని, నొక్కి వక్కాణించి, ఆ కమిషన్ వేసే విధంగా చూసిన వారు మన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గారు.

ఈ కమిషన్ 2005 సంవత్సరంలో వస్తే, 2006 సంవత్సరంలో కొన్ని రిపోర్టులు ఇచ్చారు. అద్భుతమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అనేక సిఫారసులు చేశారు. అందులో భాగంగా ఆరోజు వారు గుర్తించింది ఒక్కటే. ఇవ్వాళ భారతదేశంలో దాదాపు 14 శాతం వరకు ముస్లింలు ఉంటే, 2.2 శాతం మాత్రమే bureaucracyలో వారు ఉన్నారని చెప్పడం జరిగింది. అంతేకాకుండా భారతదేశంలో ఉన్న అత్యంత బీద ప్రజలైన ఎస్సీ, ఎస్టీ దళితులందరి కంటే కూడా ముస్లింలో ఉన్న బీద ప్రజల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని చెప్పడం జరిగింది. వీటన్నింటి నేపథ్యంలో సచార్ కమిటీ యొక్క సిఫారసులను అమలు చేసేటందుకు మరొక కుందూ కమిటీ వేయడం జరిగింది. అదేకాకుండా simultaneousగా మరొక రంగనాథ్ మిశ్రా కమిటీని కూడా వేయడం జరిగింది. వాళ్లు కూడా స్పష్టంగా చెప్పారు.

ఇవ్వాళ భారతదేశంలోని ముస్లింలు ఆర్థికంగా వెనుకడి ఉండటమే కాకుండా, సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడి ఉన్నారు. కాబట్టి ఈరోజు బిసిలకు ఉన్న 27 శాతం రిజర్వేషన్‌లో వారికి 8.5 శాతం కల్పించాలని రంగనాథ్ మిశ్రా కమిటీ చెప్పింది. వీలైతే 10 శాతం ముస్లింలకు ఇవ్వాలని, 5 శాతం ఇతర మైనారిటీలకు ఇవ్వాలని కూడా రంగనాథ్ మిశ్రా కమిటీ చెప్పింది. సచార్ కమిటీ రిపోర్ట్ ఇచ్చింది, కుందూ కమిషన్ రిపోర్ట్ బాగు చేస్తుందా లేదా అని చెప్పింది. రంగనాథ్ మిశ్రా కమిటీ వాళ్లకు రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పింది. కానీ, ఈ కమిషన్లు, కమిటీ యొక్క సిఫారసులు అన్నీ అయిన తరువాత కూడా నేటికీ ముస్లింలలో ఉన్న పేద వారి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. కాబట్టి వీటన్నింటిని చూసిన తరువాత మన నేత కెసిఆర్ గారు స్పష్టంగా

*** Expunged as ordered by the chair.

ముస్లింల పరిస్థితి ఏ విధంగా ఉందనేది ఉద్యమ సమయంలో అనేక సార్లు చెప్పడం జరిగింది. అదే విధంగా కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు సచార్ కమిటీ వేయడానికి తోడ్పడ్డారు. 2014 ఎన్నికల ముందు కూడా మ్యానిఫెస్టోలో చేర్చడమే కాకుండా, అనేక సభలలో చెప్పడం జరిగింది.

ముస్లింల యొక్క వెనుకబాటు తనాన్ని చూసి, ఈ ప్రభుత్వం 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా వారి యొక్క జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్ పెంచుతామని చెప్పడం జరిగింది. చెప్పిన మాటలకు ఎప్పుడూ కూడా వెనుకడుగు వేయకుండా ఈరోజు ఇంప్లిమెంటేషన్ కోసం మరలా రెండు కమిటీలను వేయడం జరిగింది. ఇవన్నీ చెబుతున్న క్రమంలో అనేక పార్టీలు ఇది సాధ్యమా అని అడిగాయి. ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క విధంగా చెప్పింది. అయినా, నేటికి కూడా వెనుకాడకుండా ఇవ్వాళ సుధీర్ కమిషన్ వేయడం జరిగింది. ఆ కమిటీ చాలా స్పష్టమైన సూచనలు, సిఫారసులు చేసింది. అందులో కొన్ని చిన్న చిన్న విషయాలు ఉండవచ్చు.

ఈరోజు 9 శాతం నుండి 12 శాతం ఇవ్వొచ్చు. అందులో వెనుకబాటుగా ఉన్న కులాలకు 76 శాతం వరకు ఇచ్చి, మిగతా వారికి ఇవ్వలేదని చెప్పవచ్చు. ఇవ్వాళ బిసి కమిషన్ మనం వేసుకొని, చాలా పద్ధతి ప్రకారం చేసిన తరువాత వారు ఇచ్చిన దానికంటే కూడా ఈరోజు తెలంగాణ ఏర్పడిన తరువాత ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనారిటీల యొక్క జనాభా పెరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న జనాభా కంటే 12.68 శాతం ఎక్కువ ఉన్నది. కాబట్టి ఆ జనాభాకు అనుగుణంగా, ఇంతకుముందు గౌరవ ముఖ్యమంత్రిగారు కులాల గురించి ఏదైతే చెప్పారో, వాటన్నింటిని తీసిన తరువాత ఇక్కడ ఉన్న పేద వాళ్లందరూ కూడా ఈ రాష్ట్రంలో ఉన్న అందరితోపాటు సమానంగా బ్రతకాలంటే ఖచ్చితంగా 12 శాతం ఉండాలని ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమనేది, ఖచ్చితంగా అభినందనీయమని నేను చెప్పదలచుకున్నాను.

అదేవిధంగా ఒక పార్టీ ఏమని చెబుతుందంటే... ముస్లింలకు రిజర్వేషన్ మూడు నెలల్లో ఇస్తామని చెప్పారు, కానీ మూడు సంవత్సరాలైనా ఇంకా ఇవ్వలేదని చెప్పారు. ఈరోజు దీనికి సంబంధించిన కసరత్తు మొదలు పెట్టి, ముస్లిం పేదల కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలన్నింటిని భారతదేశంలో ఎవరూ తీసుకోలేదు. వారికోసం ఇవ్వాళ 202 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసి, చదువుకోలేని అతి పేదరికంలో ఉన్న అనేకమంది విద్యార్థినీ, విద్యార్థులందరికీ ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందిస్తూ, భోజనం, వసతి వంటి సదుపాయాలను అద్భుతంగా కల్పించిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా షాదీ ముబారక్ పేరుమీద ముస్లింలలో ఉన్న అతి పేద మహిళలకు గత మూడు సంవత్సరాల నుంచి రూ.51,000/-ల నగదును ఇస్తూ, ఇవ్వాళ రూ.75,116/-లకు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ఇదొక్కటే. అలాగే రూ.1,200 కోట్లు కేటాయించి, అవి ఖచ్చితంగా ఖర్చయ్యేటట్లు చూసి, ఖర్చు కానట్లయితే మరల ఇవ్వాలని కృషి చేస్తున్న ప్రభుత్వం ఇది. గత ప్రభుత్వాల హయాంలో వారు మాటలు మాత్రమే చెప్పారు. ఓట్లను మాత్రమే ఉపయోగించుకున్నారు. ఈ 60 సంవత్సరాల చరిత్రలో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం కూడా నేషనల్ లెవెల్‌లో గాని, ఇక్కడ గాని పేద ముస్లింల కోసం కృషి చేసిన దాఖలాలు లేవు.

కాబట్టి మేము చెప్పదలచుకున్నది ఏమిటంటే, ఇవ్వాళ వారి అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, ఒక తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు. భారతదేశంలో ఉన్న పేద ముస్లింలో ఉన్న పేదవారందరికీ కూడా ఖచ్చితంగా ఉపయోగపడుతుందని చెబుతూ, ఒక రెండు విషయాలను నేను చెప్పదలచుకున్నాను. తెలంగాణ ప్రభుత్వం గడువు ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమే ఉన్నది. ఈరోజు ఈ రాష్ట్రం అభివృద్ధి దిశలో వెళుతుందని భారతదేశంలోని ప్రజలు, పాలసీ మేకర్స్, bureaucrats, అనేక రాష్ట్ర ప్రభుత్వ అధినేతలు, కేంద్ర ప్రభుత్వ నేతలు చూస్తున్నారు. ఇవ్వాళ మిషన్ భగీరథ కావచ్చు, మిషన్ కాకతీయ కావచ్చు, టియస్-ఐపాస్ వల్ల వచ్చిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కావచ్చు. ఇలా అనేక పాలసీలు చాలా అద్భుతంగా ముందుకు వెళుతున్నాయి.

ఈరోజు టిఆర్‌యస్ ప్రభుత్వం యొక్క ఆలోచన విధానం కాని, ముఖ్యమంత్రిగారి యొక్క ఆలోచన విధానం కాని ఒక్క తెలంగాణ రాష్ట్రానికే కాదు మొత్తం భారతదేశానికే చాలా ఆదర్శప్రాయమైన నిర్ణయం. ఈ సందర్భంలో నేను కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఒకటి - ముఖ్యమంత్రిగారు మొత్తం డీమానిటైజేషన్ మీద 29 రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులందరూ ఏమి చెప్పాలో, ఏమి చెప్పకూడదో సందిగ్ధంలో ఉన్నప్పుడు, దానిమీద ఒక స్పష్టమైన అవగాహనతో, ప్రణాళికతో మనం ప్రజెంట్ చేసినవి, ఇవ్వాళ ప్రధాని నరేంద్రమోదీగారు ప్రవేశపెట్టిన దానికంటే కూడా, అద్భుతంగా డీమానిటైజేషన్‌ని అర్థం చేసుకున్న వ్యక్తి ఈ దేశంలో ఉన్న 29 ముఖ్యమంత్రులలో కెసిఆర్ గారు ఒక్కరే.

అలాగే ఇవ్వాళ బిజెపి మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్ ఇస్తుందని చెబుతున్నది. ఈరోజు ముస్లింలకు సంబంధించి

భారతీయ జనతాపార్టీకి నేషనల్ లెవెల్‌లో ఒక పాలసీ ఉంటుంది, ఈ రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులకు ఒక పాలసీ ఉంటుంది. మన ముఖ్యమంత్రిగారు హిందువైనా కూడా మిగతా మతాల సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించే విధంగా భారతదేశంలో ఏ నేత అయినా ఆ విధంగా ఉండరు. ఒకోసారి ముస్లింల యొక్క ప్రార్థనకు పోయినప్పుడు అజా వినిపిస్తుంటుంది. ఆ సమయంలో ఇమ్మీడియెట్‌గా మన ముఖ్యమంత్రి గారు ఎంతమంది ఉన్న సభ అయినా కూడా ఆ ప్రార్థన అయిపోయే దాకా ఆగి వారికి గౌరవమిచ్చి, ఆ తరువాతనే మరల సభను మొదలు పెట్టి కొనసాగించిన సందర్భాలున్నాయి.

ఇవ్వాళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు కూడా మాట్లాడుతూ, భారతదేశంలో ఉన్న ముస్లింలందరూ కూడా మనుష్యులే, వారిని ఓటర్లలాగా, మత ప్రాతిపదికన చూడవలసిన అవసరం లేదు, వారియొక్క, సంస్కృతి, ప్రార్థనలను గౌరవించాలని మొట్టమొదటిసారిగా మొన్న యు.పి.లో జరిగిన మీటింగ్‌లో చెప్పడం జరిగింది. మన కెసిఆర్‌గారు కూడా ఏ విధంగా చేస్తున్నారో, అదే విధంగా నరేంద్రమోదీగారు చేస్తున్నారు. భారతదేశంలో ఉన్న రాజకీయవేత్తలు కూడా ఈరోజు కెసిఆర్‌గారు ఏవిధంగా కార్యక్రమాలు చేస్తున్నారో అని వారు చూస్తున్న సంఘటనలను చెప్పుకోవచ్చు.

అదేవిధంగా బిసిలకు సంబంధించి, బిసి కమిషన్ గురించి వారు చెప్పగానే, ఇమ్మీడియెట్‌గా దానికి రాజ్యాంగబద్ధత ఇస్తామనంటే మనం సపోర్ట్ చేశాము. అందులో బాగంగా ఇవ్వాళ మనం ప్రవేశపెట్టామో, లేదో నరేంద్రమోదీగారు కూడా ముస్లింలందరూ కూడా ఈ అభివృద్ధిలో inclusiveness ఉండాలని చెప్పడం జరిగింది. ఇంత చిన్న మూడేళ్ల వయసున్న తెలంగాణ రాష్ట్రం యొక్క ఆలోచన విధానం ఈ భారతదేశంలో ఉన్న అనేక రాష్ట్రాలకు, ప్రజలకు, bureaucrats కి మార్గదర్శకంగా ఉంది.

5.20 సా.

కాబట్టి ఈ ఆలోచనా విధానమంతా ముఖ్యమంత్రిగారిదని తెలియజేస్తున్నాను. ఈ యొక్క బిల్లును ప్రవేశపెట్టడం వలన భారతదేశంలో 2050వ సంవత్సరం కల్లా 20 శాతానికి పెరగనున్న పేద ముస్లింలకు ఒక 'మెస్సయ్య'గా ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారు నిలిచిపోతారని తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానం మిగతా అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉంటుంది. పేదవారి సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందనే సందేశం ఈ బిల్లు ద్వారా భారతదేశం మొత్తం వ్యాపిస్తదని గొప్పగా నేను భావిస్తున్నాను. మిగిలిన వారందరూ సన్నాయి నొక్కులు నొక్కకుండా, ఈ బిల్లు తీసుకురావడం లేటైందని కొందరు, మత ప్రాతిపదికకు సంబంధించినదని కొందరు, బీసీలకు నష్టం జరిగిందని కొందరు భావిస్తున్నారు. బీసీల శాతం ఇంతకు ముందు ఎబిసిడిలో ఏ విధంగా ఉందో అదే విధంగా కొనసాగుతుందని, 'బీసీ-ఇ' లో మాత్రం కొత్తగా వచ్చే అంశాలు చేరుతాయని తెలియజేస్తున్నాను. ఎవరైతే పేద ముస్లిములు ఉన్నారో వారికి నష్టం జరగకుండా ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున సంపూర్ణ మద్ధతును తెలియజేస్తున్నాను. ఈ బిల్లును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగారు భారతదేశం మొత్తంలోనే ఒక ఆదర్శప్రాయమైన వ్యక్తిగా ఉంటారని భావిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ!

SRI SYED AMINUL HASAN JAFRI: (Local Bodies - Hyderabad) At the outset, I thank you Chairman Saab, for giving me this opportunity to speak on this important historic bill on 'The Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of Seats in Educational Institutions and of Appointments or Posts in the Services under the State) Bill, 2017' in the State of Telangana. Sir, I would like to speak a few issues which concern this Bill. Everyone knows that in the undivided State of Andhra Pradesh, 4% reservations was provided to socially and educationally backward Sections of Muslim and that Act as challenged in the Hon'ble High Court of Andhra Pradesh. The Hon'ble High Court struck down the said Act. Afterwards, the then Congress Government went in Appeal to the Hon'ble Supreme Court against the Judgment of the Hon'ble A.P. High Court and the Hon'ble Supreme Court had passed interim orders allowing the continuance of 4% Reservations for socially and educationally Backward Muslim minorities in the State in the undivided State. Later on, that Act has been adopted by the Telangana Government and in the State of Telangana, 4% reservations for the socially and educationally backward communities continued.

The point here is, in the year 2011 when the Supreme Court Bench headed by the then Chief Justice of India Sri K.G. Balakrishnan pronounced its interim order, it had made certain observations and I quote the observations so made by the Hon'ble Chief Justice while passing the interim orders.

"That the Government is of the view that certain sections of the Muslim community are socially and economically backward. What is wrong in it? It is only a question as to how you identify them? It is not a question as to whether they are Hindus or Muslims, but the question is social and educational economic backwardness. Merely because they are Muslims, they cannot be denied. The socially and educationally backward classes are identified."

The Bench further observed - "As several Constitutional issues are involved in these Appeals, as an interim measure, we direct that for the time being, the reservation of 4% be extended first to the 14 categories mentioned in the schedule appended to A.P. Reservations in favour of Socially and Educationally Backward Class of Muslims Act, 2007 excluding the creamy layer."

So, these are the observations of Hon'ble Supreme Court. The Hon'ble Supreme Court has questioned as to the contentions that the Muslims cannot be provided reservations if they are socially and educationally backward. So, these are the issues involved.

Another issue, those who are opposing the reservations or the enhancement of reservations for the Backward Muslim community, they are citing Samagra Kutumba Survey 'SKS' survey data. They are saying that the minorities are 14.45% of the population and Backward constitute 51%. I would like to quote from SKS data. "So the certain vested interests and Sangh Parivar outfit are carrying on the propaganda that the enhanced reservations for Backward sections of Muslims would affect the quota for other Backward Class 'A', 'B', 'C' and 'D' categories. They are also demanding that the reservation be provided to Backward Classes in proportion with the population. They are wrongly interpreting SKS data held in Telangana State during August 2014. The SKS placed the entire population of the Telangana State as 3.36 crore, divided the entire populations in four major groups, viz., BCs, OCs, SCs, and STs. The BCs account for 51% of the total population while OCs account for 21.5%, SCs account for 17.5% and the STs account for 9.91%, totaling to 100%. The BC and OC population includes respective sections of minorities viz., Muslims, Christians, Sikhs, Buddhists and Jains as a whole 14.46. Hence, 14.46% population of minorities is included in the BCs and OCs of overall State's population.

After 2011 census, the Registrar General and Census Commissioner, the Ministry of Rural Development and the Ministry of Urban Poverty Alleviation had conducted socio-economic and the caste survey all over the country. Further, the SECC cast-wise data has not been released by the Census Commissioner so far. It is for the Government of India to release the caste census data which they had collected through the Census Commissioner after 2011 census. If they are holding back the data, it is causing lot of problems to these sections in various States.

Out of 36 States and the Union Territories in the country, as many as 30 States are currently implementing reservation for the BCs and OBCs categories all over the country. The quantum of reservation for BC and OBCs ranges between 5% to 5-% in different States and Union Territories.

As you know, Tamil Nadu tops the list with 50% reservation for the BCs. As many as ten other States have 27% reservation each for the BCs and 4 States have about 14% reservation each, two States have 17% reservation each, 3 States have 21% reservation each, two States have 29% reservation each and One State Union Territory has BC and OBC reservation of 32%, 33, 38, 41 & 42% respectively. If you see the quantum of reservation for the BCs in Telangana, it will go up from 29% to 37%, which compares with the figures of the other States which have got higher quantum of reservation for BCs. The quantum of increase in the reservation proposed by the Telangana State for STs and BCs together works out to 12%. The total quantum of BC reservation in Telangana State now goes to 37% against 50% in Tamil Nadu, 40% in Kerala and 38% in Andaman and Nicobar Islands.

While the backward sections of Muslim minorities are included in the overall BC list in many States and Union Territories, they are provided with reservation in separate groups in as many as seven States in the Country which

include, Telangana, Andhra Pradesh, Kerala, Karnataka, Manipur and West Bengal. The reservation for BC section of Muslim Community in these States ranges from 3 to 12%. Kerala has the highest quantum of 12% reservation for the BC sections of Muslims and Telangana will share distinction with Kerala. West Bengal has 10% exclusive reservation for Muslim and Karnataka and Andhra Pradesh has 4% reservation each, Tamil Nadu has got 3.5% reservation and Bihar has 3% reservation for Muslims, out of 27% OBC reservation.

In the neighbouring State of Andhra Pradesh, the Government has decided to consider inclusion of the Kapu, Telaga, Kontheri, Balija sub-castes in the list of BCs. The Andhra Pradesh B.C. Commission has been constituted with Justice K.L.Manjunath as Chairman and the AP BC Commission has been assigned with the task for going into the demand for inclusion of Kapus and other related sub-castes into list of BCs. The APBC Commission is currently conducting public hearings in the Districts for inclusion of Kapus and 60 other sub-castes as SCs seeking BC status. The AP BC Commission is also looking into the demand for change of group from 24 sub-castes presently listed. The Government of Andhra Pradesh has proposed to provide reservation for Kapus and related sub-castes over and above the reservation provided for exiting groups 'A, B, C, & D' categories of Backward Classes.

صاحب! اگر وہ کاپوز کو دس فیصد تحفظات دیں اور پانچ فیصد تحفظات دوسرے بی سیز کو دیں تو ان کے پاس بھی 65% ہو جائے گا۔ اگر یہاں پر اپنے پاس 62% ہو رہا ہے تو ان کے پاس 65% ہو جائے گا۔ تو دونوں ریاستیں ایک دوسرے کی مدد کر سکتے ہیں۔ اگر وہ بھی ہمارے ساتھ کام کریں تو اچھا رہے گا۔ اسی لئے میں یہاں بولنا چاہ رہا ہوں کہ یہاں آندھرا پردیش کی بات نہیں ہو رہی ہے۔ وہاں پر بھی بی سی تحفظات 44% تک جانے کی امید ہے تو جب بجٹ سیشن میں اسمبلی میں یہ بحث ہو رہی تھی تو ہمارے فلور لیڈر اکبر الدین اویسی صاحب نے یہ suggest کیا تھا کہ آپ SCs, STs and BCs including BC-Es سب کے لئے ایک ساتھ تحفظات کی کوشش کریں تو وہ بہتر رہے گا۔ اور اس کے بعد آپ یہ بل لائیں ہیں اور محترم سی ایم صاحب نے assurance بھی دیا ہے کہ جو دیگر بی سیز ہیں، ABCD groups اور جن دوسرے گروپس کو شامل کرنے کی کوشش کر رہے ہیں، ان کی بھی سماعت ہوگی اور Most Backward Category کا جو classification ہوتا ہے، جو categorization ہوتا ہے، BC اور MBCs، MBC کے لئے آپ ایک ہزار کروڑ کے ساتھ ایک کارپوریشن بنائے ہیں، جب تک وہ MBCs notify نہیں ہوں گے کہ کون MBC ہیں، دوسری ریاستوں نے یہ کیا ہے کہ پہلے ان کے پاس بی سی کی ایک ہی لسٹ تھی۔۔۔

جناب کے چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): چیرمین صاحب! میں بار بار ہمارے محترم ممبرس کو سمجھاتے جا رہا ہوں۔ اس میں دو چیزیں ہیں۔ ایک 50% کی جو لکیر ہے، وہ پار کرنے کی ترکیب کیا ہے۔ دوسری بات، مسلمانوں میں جو غریب ہے، ان کو تحفظات دینا ہے، کیا ان کو دے سکتے ہیں یا نہیں؟ یہ صرف دو ہی چیزیں ہیں۔ اب آپ بی سی کے ساتھ ہونا بول رہے ہیں، یہ اتنا آسان نہیں ہے بھائی صاحب۔ بالکل نہیں ہے۔ بی سی میں 90 communities ہیں، پھر اس میں ABCD categories بول کر وہ لوگ لڑ پڑیں گے۔ Already A-category میں ملاؤ بول کر مدیراج بول رہے ہیں۔ نہیں ملانا بول کر دوسرے بول رہے ہیں۔ اس میں بہت جھنجٹ ہے۔ وہاں جتنا آسان سمجھ رہے ہیں، اتنا آسان نہیں ہے۔ اسی لئے ان چیزوں پر بھی ہمیں بی سی کمیشن کو کہنا پڑے گا، اور بی سی کمیشن ایک رپورٹ دیتا، اس پر ہم لاگو کر سکتے ہیں۔ ایک دم ایسا لکھ کر نہیں بھیج سکتے۔ یہاں کے چیرمین صاحب تو بی سی ہیں۔ اسمبلی اسپیکر صاحب بھی بی سی ہیں، ہمارے فینانس منسٹر صاحب بھی بی سی ہیں۔ وہاں سرینواس یادو صاحب منسٹر بھی بی سی ہیں۔ جو گورامنا صاحب بھی بی سی ہیں، یہ سارے لوگ مل کر بیٹھ کر پورے تمام لوگوں کو بلا کر مشورہ کر کے اتفاق رائے سے کچھ کر سکتے ہیں۔ حکومت جیسا چاہے ویسا نہیں بنا سکتی۔ خوش خبری یہ ہے، آپ سنئے، اب میں رام چندر راؤ صاحب کو جو دیا تھا وہ این ڈی ٹی وی کا ہے، یہ India Today کا ہے۔

"Modi's suggestion was welcomed by Madhya Pradesh Chief Minister Sri Shivraj Singh Chauhan, Jharkhand Chief Minister Raghubeer Das and Dharmendra Pradhan."

تو ایک بات تو صاف ہوگئی کہ مسلمانوں کے اندر جو backward لوگ ہیں، ان کو reservations ملنا چاہئے۔ ان کو بی سی میں شامل کرنا چاہئے۔ اور آپ بی جے پی کے لیڈرس جا کر ان کو approach کرو، ان سے organize کرو۔ اور دوسری خوبی یہ ہے

۔۔۔

నిజంగా తెలంగాణ చాలా అదృష్ట రాష్ట్రమని నేను అనుకుంటున్నాను. ~~ఈ~~ రోజే ~~ఈ~~ బిల్లు ప్రవేశపెట్టడం, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు పాలసీ తీసుకురావడం మామూలు విషయం కాదు. It's a great coincident. చాలా అద్భుతం. ~~ఈ~~ బిల్లు విషయంలో నేను చాలా సంతోషంగా ఉన్నాను. అధ్యక్షా, సభ్యుల యొక్క లాభం కోసం నేను చదువుతున్నాను.

I will read out the item published in 'India Today'. Thus it is abundantly clear and for the benefit of the Members, I will read it out. We are out of a very big problem today. I am really very happy and it is a great co-incidence. The item reads – "(1) Narendra Modi backs Backward Muslims at BJP Meet. (2) Modi asks BJP to reach out to Backward Muslims and (3) Backward Muslims should be included in discussion over BCs."… "P.M. Narendra Modi made an unusual intervention during a discussion at the BJP National Executive

Meeting in Bhubaneswar today. Making an intervention during the discussion on motion for granting constitutional status to the National Commission for Backward Class, P.M. Narendra Modi said that there are sections among the Muslims who are backward. They should be included in the discussion over Backward Classes, P.M. Modi said. P.M. Modi Suggested that the BJP should approach the backward social groups among the Muslim. The BJP should organize conferences for the backward Muslim social groups as they too are the part of backward classes, P.M. Modi said.

انہوں نے کہا۔ اس کو دو ریاستوں کے چیف منسٹرس جو بی جے پی کے ہیں، ان لوگوں نے اس کا خیر مقدم کیا۔ تو بہت بڑا مسئلہ جو ہمارے سامنے ہے اس میں کسی confusion کی ضرورت نہیں ہے۔ اس کو ہم بل یہاں سے جو ہے نہیں بھیج سکتے۔ اس لئے آپ اس کو بھیج دو، اس کی کاروائی جاری رکھی۔ In the meantime, ہم نے بی سی کمیشن کو دیا ہے، وہ لوگ جیسے ہی رپورٹ دیں گے، اس کو بھی ہم بجائز میں پاس کرکے باضابطہ بھیج دیں گے۔

جناب چیرمین (Mr.Chairman): جعفری صاحب! Conclude کیجئے۔

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! ہماری پارٹی کی طرف سے آپ سے ایک گزارش ہے کہ اگر آپ کی طرف سے اس بل میں official amendment کیا جائے کہ آپ نے اس بل میں reservations for the BCs کا جو ذکر کیا ہے اس میں یہ ہو رہا ہے کہ بی سی ای گروپ کے اندر چار فیصد سے بارہ فیصد ہو رہا ہے تو یہاں پر ہمارا یہ submission ہے کہ اگر آپ بی سی ای گروپ جس میں socially and educationally backward Muslims کے 14 گروپس آتے ہیں، اگر آپ اس کو as it is رکھیں اور آپ ایک نیا گروپ بی سی ایف بنا کر اور اس میں آپ آٹھ فیصد کو رکھیں تو اگر اس میں کوئی قانونی رکاوٹ آئی تو جو آٹھ فیصد بڑھے ہیں اس کے بارے میں آ سکتی ہے اور جو چار فیصد ہے اس کے بارے میں نہیں ہو سکتی۔ یہ آپ سے ایک submission ہے صاحب۔ اور ہم اس بل کی پوری تائید کرتے ہیں اور دوسری پارٹیوں سے بھی ہم گزارش کرتے ہیں کہ وہ بھی اس کی بھرپور تائید کریں۔ شکریہ۔

5.40 సా. శ్రీ ఎన్. రామచంద్రరావుః (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, ముందుగా ఈ బిల్లుపై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ, ఇంతకుముందు పెద్దలు చాలా విషయాల గురించి మాట్లాడినారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లులో రెండు ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. ఒకటి గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడము, అదే విధంగా వెనుకబడిన ముస్లిం వర్గాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించడము. ముస్లింలకు 8 శాతం పెంచి, రిజర్వేషన్ తీసుకురావడం జరిగింది. ముందుగా ఒకే బిల్లులో ఈ రెండు అంశాలు పెట్టడం వలన రేపు ఏదైనా అంశం గురించి, ఎవరైనా కోర్టుకి వెళ్లినట్లయితే, ఇది partly Constitutional and partly unconstitutional అయ్యే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఈ అంశంపైన కోర్టులలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ముస్లింల వెనుకబాటుతనం గురించి, socially and educationally backwardness మీద కోర్టుల నుండి తీర్పులు రావలసి ఉంది. అటువంటప్పుడు ప్రస్తుత అంశం గురించి కూడా కోర్టుకి వెళ్లడానికి అవకాశం లేకపోలేదు. అలా వెళ్లినప్పుడు మరి ట్రైబల్స్‌కి నష్టం జరగకుండా చూడవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ రెండు అంశాలను కలిపితే ఎంతమటుకు legal scrutinyకి తట్టుకుంటుందనే అంశాన్ని పరిశీలించవలసి ఉంది.

వాస్తవానికి ఈ రెండు అంశాలను కలపడం వలన నాకొక చిన్న సంఘటన గుర్తుకువచ్చింది. ఈ రిజర్వేషన్లు అనేది long history. 1951 నుంచి దీనికి judicial history ఉన్నది. Tribals, BC, SC, అదే విధంగా ముస్లిం రిజర్వేషన్లు ఒకటే బిల్లులో తీసుకొచ్చి పెట్టడంలో ఎట్లుందంటే ఒక శివలింగం పైన తేలు ఉంటే, దానిని ముట్టుకుంటే కుడుతుంది, కొట్టాలంటే చెప్పుతో శివలింగాన్ని కొట్టకూడదు. కాబట్టి ఈ బిల్లుని మేము partly oppose చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే గిరిజనులకు, ఎస్సీలకు రాజ్యాంగంలోనే ప్రపోర్షనేట్ రిజర్వేషన్లు ఉన్నాయి. But other backward classesకి adequate reservations ఉన్నాయి. There is lot of difference between proportionate and adequate representation. కాబట్టి ఎస్సీ, ఎస్టీలకు ప్రపోర్షనేట్‌గా ఏదైతే constitutional share ఉన్నదో, population-wise, దానిని పెంచితే తప్పులేదు. వారికి ఆ హక్కు ఉంది. No one can oppose it and it is their right. As far as the backwardness of Muslims is concerned, అశ్వద్ధామ హతః అన్నట్లు, ఈ బిల్ చూస్తే ఎక్కడా కూడా మీకు ముస్లిం అన్న పదం కనబడదు. You cannot say it is religious or whatever it may be. కాని దానికి supporting document on which it has to be relied upon, ఏదైతే Backward Class Commission Report ఉందో, దాంట్లో backward among Muslims అని వాడడం జరిగింది. నేను అనేది ఏమిటంటే ఈ బిల్లులో కొంత judicial history తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా ఇందిరా సహానీ కేసు, అదే విధంగా అర్చనా రెడ్డి కేసు. Judicial history చూసినట్లయితే 1951లో మొదటి Constitutional amendment was brought and the first case was State of Madras Vs. Smt.Champakam Dronam Raju. అదే విధంగా 1963లో బాలాజీ కేసు, 1992లో ఇందిరా సహానీ కేసు, అదే విధంగా 1996లో నాగరాజు కేసు. అలాగే S. Vinod Kumar Vs. Union of India (1996). ఈ

కేసులన్నింటి మీద కూడా ఈ బిల్లు ఆధారపడి ఉంది. ఎందుకంటే ఇందులో చాలా ప్రొవిజన్స్ చూస్తే ఇందిరా సహానీ కేసు, అర్చనా రెడ్డి కేసు, మురళీధర్ రావు కేసులు కూడా ఇందులో జోడించబడినాయి. ముఖ్యంగా మురళీధర్‌రావు కేసులో ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 5 శాతం రిజర్వేషన్ ఒక జి.ఓ. ద్వారా తీసుకురావడం జరిగింది. In T. Muralidhar Rao v/s State of Andhra Pradesh the Hon'ble High Court of A.P. said – "Set aside the same by holding a consultation with the Commission. Before undertaking any revision on Backward Class was mandatory under the Provisions of 1993 Act and there was no such consultation. It was also held that in the absence of any criteria laid down to ascertain the backwardness, the entire report of the Commissioner is bad in law and the approach adopted by the State was improper and invalid. It was held that the impugned Government Order amounted to on the basis of religion which is prohibited by Article 15 (1) and 16 (2) of the Constitution. Thus, it was held that for the aforesaid reasons stated in the said Judgment, Muslims could not have been classified as persons belonging to Backward Class either for the purpose of Article 15(4) or 16(4). The Government Order was struck down." ఇది శ్రీ మురళీధర్‌రావు Vs. State of Andhra Pradesh కేసులో ఇచ్చినటువంటి జడ్జ్‌మెంట్. ఒక జి.ఓ. ద్వారా ఆనాడు 5 శాతం రిజర్వేషన్ తీసుకువచ్చిన సందర్భంగా ఇచ్చిన జడ్జ్‌మెంటు. దాని తరువాత మళ్లీ మురళీధర్‌రావు–2 కేసు, అలాగే అర్చనా రెడ్డి కేసు కూడా హైకోర్టులో పెండింగ్ ఉన్నాయి. ఈ కేసులు పెండింగ్ ఉన్నప్పుడే రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు అప్పీల్‌లో...

(అంతరాయం)

The operative portion of the Full Bench Judgment of Supreme Court in Civil Appeals 2628/2010 and 2637/2010 reads thus ' "The decision of the Full Bench of the High Court of Andhra Pradesh is challenged before us. Heard. The Act passed by the A.P. Legislature giving 4% reservation to Group 'E' of the Backward Class was challenged before the High Court and the same was struck down by the High Court on various counts. As several constitutional issues are involved in these Appeals, but, as an interim measure, we direct that for the long time being, reservation of 4% be extended first to the 14 categories mentioned in the schedule appended to the Act, Andhra Pradesh in favour of socially educationally classes of Muslim Act, 2007 excluding the creamy layer. This is a temporary measure till the matters are finally decided. These matters are referred to the Constitution Bench, to be listed in the 2nd week of August 2010 along with Civil Appeals for appropriate directions." ఇది ఆనాడు యాక్ట్‌ని ఛాలెంజ్ చేసిన తరువాత సుప్రీం కోర్టుకి వెళ్లిన అప్పీల్‌లో, interim direction ద్వారా ఈ రోజుకి కూడా educational institutionsలో గానీ, ఉద్యోగాల విషయంలో గానీ, దీని మీద బేస్ చేసుకుని, యాక్ట్ చేస్తున్నాము. కానీ, హైకోర్టు ఇచ్చిన జడ్జ్‌మెంటుని సస్పెండ్ చేయలేదు. So, there is no stay on the Judgment of Hon'ble High Court of Andhra Pradesh and the Appeal is pending before Constitutional Bench of the Hon'ble Supreme Court. The Government of Telangana filed implead petition. Application for intervention is allowed. Application for impleadment filed by the State of Telangana is allowed and the State of Telangana is added as a party Appellant in all the Civil Appeals filed by the State. The learned counsel for the party submitted, keeping in view of the importance of the issues falling for the consideration in these cases, they would require some time to take instructions and argue the matter. Post on 18th April 2016." This was the order of Supreme Court. Thereafter, on 11.03.2015, G.O. Ms. No. 16 was issued. మీరు ఇచ్చిన జి.ఓ. లోనే మీరు కొన్ని క్యాస్ట్‌లను గ్రూప్–బి క్రింద పెట్టుకుంటూ, Socially and Educationally backward classes of Muslims, subject to the outcome of Civil Appeal Nos. 2628 of 2010 and 2637 of 2010, etc., pending before Hon'ble Supreme Court of India, అంటే ఇవన్నీ కూడా పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ..

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, రామచంద్రరావుగారు స్వతహాగా ఒక అడ్వకేట్. ఆల్‌రెడీ ఒక ఇంటరీమ్ ఆర్డర్ వచ్చి ఉంది. కోర్టు scrutinyకి ఆ Act వెళ్లింది. దాని పైన మనకు ఇంకా final Judgement రావలసి ఉంది. Meanwhile the State Government ఒక జి.ఓ. ఇచ్చినప్పుడు, *"subject to outcome of the Judgment"* అని ఆ జి.ఓ.లో ఉంటుంది కానీ, అంతకంటే భిన్నంగా ఉండదు కదా? వారు అడ్వకేట్ అయి ఉండి, దాని గురించి అడగవలసిన అవసరమేమిటో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎన్. రామచంద్రరావు: అధ్యక్షా, పాత enactment Appeal పెండింగ్‌లో ఉంది. You have filed an implead petition. You have issued the Government Order. In spite of all these proceedings, now you have brought a new enactment. That is my objection.

SRI K. CHANDRASEKHAR RAO: Chairman Sir, my learned friend should understand one thing. Whatever the legal matter, the case is pending in the Court. That was in the context of State of Andhra Pradesh. Now this is the State of Telangana. The ruling party of this State had promised to the people of Telangana that we will provide you such and such reservations to such extent. It is our bounder duty to take the initiative and provide reservations as promised by us. This was a clear promise in our election manifesto. ఇక్కడ విషయం ఏమిటంటే అక్కడ కేసు పెండింగ్ ఉండగా ఎలా పిటిషన్ వేస్తారంటున్నారు. Definitely పిటిషన్ వేసే రైట్ మనకు ఉంటుంది. by way of attaining the Statehood. మేము కొత్తగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామండీ, పరిస్థితి ఈ విధంగా ఉంది. ఇంతకుముందు మేము ఆ స్టేట్‌లో భాగంగా ఉన్నాము. మా జనాభా మారింది, మా context మారింది, మా పర్సెంటేజ్ పెరగవలసిన అవసరం ఉంది అని కోర్టుకి పోతాము. అప్పుడు ముస్లింలకి నాలుగు శాతమే ఉంది. వారి జనాభా further increase అయింది కాబట్టి, దాన్ని బేస్ చేసుకుని మేము కోర్టుకి పోతాము. Nobody can prevent us.

శ్రీ ఎన్. రామచంద్రరావు: అధ్యక్షా, ఈ బిల్ తీసుకొచ్చిన దాంట్లో ఏదైతే కేసు పెండింగ్‌లో ఉందో, అది ఆంధ్రప్రదేశ్‌లో మనం కలిసిఉన్నప్పుడు. There is no dispute about it. కాని నా డౌట్ ఏమిటంటే అది పెండింగ్‌లో ఉండగా, ఇప్పుడు 12 శాతం తీసుకురావడం అంటే, this bill will also have the same fate. ఈ బిల్లుని బి.సి. కమీషన్ రికమండేషన్ మీద సోషల్లీ బ్యాక్‌వర్డ్‌నెస్ అనే ప్రాతిపదికమీద తీసుకువచ్చారు. సుధీర్ కమిటీ గానీ, బి.సి. కమీషన్ గానీ ముస్లిం కమ్యూనిటీని backwardness గురించి మీరు ఏదైతే determine చేసారో దానికి సంబంధించిన scientific data ఉన్నదా? ఎంక్వైరీ జరిపారా? All these things are to be scrutinized by the judiciary. ఆ నాడు ఏదైతే పాయింట్ మీద జడ్జీలు quantifiable data విషయంలో గానీ, లేదా scientific methodలో గానీ...

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, మనం సుధీర్ కమిటీని ఏర్పాటు చేసిన తరువాత బి.సి. కమీషన్ కూడా ఏర్పాటు చేసుకున్న తరువాత, వాళ్లు జిల్లాలు పర్యటించి, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల దగ్గర నుండి, ప్రజల వద్ద నుండి కూడా విజ్ఞప్తులు స్వీకరించారు. పేపర్లలో నోటిఫికేషన్ ఇచ్చి, జిల్లాలు అన్నీ తిరిగి, ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించడం జరిగింది. దాదాపుగా 60,000 విజ్ఞప్తులు వచ్చాయి. నాకు బాగా గుర్తు. రామచంద్రరావు గారు కూడా వెళ్లి, againstగా విజ్ఞప్తులు అందజేసారు. అలాంటిది వారు కమిటీలు ఎక్కడ తిరిగారు, ఎక్కడ విజ్ఞప్తులు తీసుకున్నారు అని మాట్లాడితే, it is unfair.

శ్రీ ఎన్. రామచంద్రరావు: అధ్యక్షా, కొంతమంది బి.సి. కమీషన్ ముందు objections file చేసిన మాట వాస్తవం. కాని నేను చెయ్యలేదు. ముందు ఒక నోటిఫికేషన్ ఇవ్వాలి. అది ఇచ్చిన తరువాత వాళ్లు ప్రజల దగ్గర నుండి అభ్యంతరాలు తీసుకోవాలి. ఇవన్నీ సుధీర్ కమిటీ చెయ్యలేదు. The Backward Class Commission subsequently, basing on the report of Sudheer Commission, has done it. Sudheer Commission has not done it. My only objection is that Sudheer Commission has adopted the Report of Commission of Enquiry made by Mr Krishnan. This is my allegation that though, there is no scientific approach to the Sudheer Commission, subsequently, it has been adopted by the Backward Class Commission, which is a statutory body. When there is a statutory Body, they should have conducted a separate enquiry, why the B.C. Commission should have taken initiative and conducted the enquiry. I am on that point. I never said that Backward Classes Commission has not conducted the enquiry. It is the Sudheer Commission, which has not conducted the enquiry.

ఈనాడు అందరూ socially backwardness గురించి మాట్లాడుతున్నారు. వాస్తవానికి socially backwardness అంటే దానికొక definition తీసుకోవాలంటే the conditions in which they are living. Educationally backwardness is linked with social backwardness. Whether Muslims community as a whole has exposed to discrimination? Social backwardness is always determined with discrimination. Hindu community has got such discrimination. They have caste which has to be abolished. Therefore, the discrimination is there. But the Muslim community as a whole is

a neglected community in the Society. They have no caste system. వాళ్లలో కుల వ్యవస్థ లేదు. ఎక్కడా కూడా వాళ్లపట్ల సామాజిక వివక్షత లేదు. ఈ దేశాన్ని పరిపాలించిన రాజులు ఉన్నారు. నవాబులు, నిజాంలు ఉన్నారు. కాబట్టి socially backwardness క్రింద వాళ్లను తీసుకువచ్చి, ఈరోజు కుల వ్యవస్థను తీసుకువచ్చి, divide చేస్తున్నారు. ముస్లింలలో backwards లేరా అంటే, ఎస్, ఉన్నారు. అన్ని కులాల్లో backwards ఉన్నారు. ఈ రోజు మనం చిక్కడపల్లి, లాలాపేట, రాష్ట్రపతి రోడ్‌కి వెళ్లి, చూస్తే బ్రాహ్మిన్ కమ్యూనిటీ వాళ్లు చాలా మంది రోడ్ల మీద నిలబడి, కర్మలు చేయించుకోవడానికి లేదా కార్యక్రమాలు చేయించుకోవడానికి ఎవరు వస్తారా అని ఎదురు చూస్తుంటారు. Backwardness is there in all the communities. In forward castes also there are backward people. మనం సర్వమత సమభావం పట్ల విశ్వాసం కలిగి ఉన్న వాళ్లం. మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏదైతే ఉందో, yes, we welcome it and we appreciate it. Mr Modi, who himself is an OBC has reached out to the Backward Muslims. కాని Vote Bank policy for particular community ఏదైతే వస్తుందో, దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. We want the upliftment of Muslims, we are not against that. Even our Prime Minister wants them to be uplifted. ప్రధానమంత్రిగారు ఎలక్షన్స్ కాంపెయిన్‌లో చెప్పారు ...

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఇప్పుడు ఈ పద్ధతిలో మాట్లాడాలంటే మేము చాలా బాగా మాట్లాడతాము. ఓట్ బ్యాంక్ పాలిటిక్స్ ఈ దేశంలో ఎవరు చేస్తారో అందరికీ బాగా తెలుసు. ఎట్ల చేస్తరో కూడా తెలుసు. నేనొకవాస్తవం చెబుతాను. వారు అంటున్నారు కాబట్టి నేను చెప్పవలసిన అగత్యం ఏర్పడింది. తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైంది? ఏ టైంలో ప్రారంభమైంది. దీనికి ఆరు దశాబ్దాల చరిత్ర ఉంది. ఒకరోజుది కాదు. కలిసిన నాడే తెలంగాణాను వ్యతిరేకించారు. ఆ తదనంతరం ఏడు, ఏడున్నర ఏండ్ల క్రితం ఖమ్మంలో బొగ్గు బావి దగ్గర అగ్గి పుట్టింది. అసలు తెలంగాణ ఉద్యమం మొదలైంది ఖమ్మం జిల్లా నుంచి. Just after six or seven years. అప్పటి నుంచి మొదలైన ఉద్యమం, ఎప్పుడు, ఏ సందర్భంలో జరిగినా, ఎవరి నాయకత్వంలో జరిగినా, ఆ నాటి ఆంధ్ర నాయకులు అనుసరించిన వ్యూహం – విభజించి, పాలించు. రానియ్యరు, ఒక్క దగ్గరకి. చచ్చినా రానియ్యరు. తెలంగాణా వాడు ట్రై చెయ్యాలి, వాళ్లు రెచ్చ గొట్టాలి. తెలంగాణలో ఉన్న ముస్లిమ్స్, అఫ్‌కోర్సు AIMIM మాకు friendly partyగా ఉంది. కాని ఆ నాడు వాళ్లు తెలంగాణాను వ్యతిరేకించారు. ముఖ్యమంత్రులు వాళ్లను చేరదియ్యాలి. ఇక ముస్లింలు confusion. ఇలా ప్రతి దగ్గర కూడా అనేక సందర్భాలలో రకరకాల ప్రలోభాలు పెట్టి, పదవుల ఆశలు చూపి, ఇంకో ఆశలు చూపి, తెలంగాణ సమాజం ఒక ముద్దకు వచ్చి, పోరాడకుండా చేసినటువంటి సన్నివేశం తమకు తెలుసు.

6.00 సా. మేము చేస్తున్నది ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాదు. వాస్తవంగా ముస్లింలలో ఎంత పేదరికం ఉందో, ఎంత దారిద్ర్యం ఉందో మనకి తెలుసు. ముస్లింలు వివక్షతకి గురయ్యారా అని మీరు అంటున్నారు. యస్, వాళ్లు వివక్షతకి గురయ్యారు. ఏమండీ రామచంద్రరావు గారూ, మీరేదైనా కథ చెబుతున్నారా? మీరు చెబుతున్నదే వేదమా ఈదేశంలో? ముస్లింలకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వకూడదండీ? ముస్లింలు అనగానే రిజర్వేషన్ ఇవ్వకూడదని ఏమైనా ఉందా? హిందువులకు ఎందుకు ఇవ్వాలి, ముస్లింలకు ఎందుకు ఇవ్వకూడదు? దీనికి మీదగ్గర సమాధానం ఉందా? ఓటు బ్యాంకు రాజకీయాలు చేసింది మీరు. మీ కిస్మత్ బాగాలేదు తెలంగాణాలో. ఈరోజు ఏదో కథ కట్టి ఏదో చేద్దామనుకున్నారు. ఉల్టా వచ్చింది మీ నాయకుడే, మీది మీకే బూమర్యాంగ్ అయింది. మీ పాతకం నడువలేదు, మా పథకం నడిచింది. ముస్లింలు వివక్షతకి గురి కాలేదా? ఈరోజు ముస్లిం పిల్లలు ఎక్కడున్నారు? ఏ ప్రభుత్వమైనా వాళ్లకోసం ఒక రెసిడెన్షియల్ స్కూల్ కట్టిందా? ఒక హాస్టల్ పెట్టారా? షబ్బీర్ అలీ గారు మంత్రిగా ఉన్నపుడు పదో, పన్నెండో కట్టారు తప్పితే వాళ్ల జనాభా ఎంత, వాళ్ల అవసరాలు ఏమిటో ఎవరైనా పట్టించుకున్నారా? వాళ్ల పేదరికం పరిస్థితి ఏమిటి? ఇదంతా మేము చెప్పడం లేదండీ, యుపిఏ గవర్నమెంటు వేసిన రాజేంద్రకుమార్ సచార్ కమిటీ ఏమి చెప్పిందండీ? దళితుల కంటే, గిరిజనుల కంటే వాళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. కుందూ కమిటీ ఇచ్చిన రిపోర్టు ఏమిటి? జస్టిస్ రాజేంద్ర కుమార్ సచార్ ఒక బ్రాహ్మిన్. He is a Hindu Judge. He gave such a report. చాలా horrible గా ఉందని చెప్పారు.

నేను ఇక్కడి నుంచి తెలంగాణ ఉద్యమం తీసుకొని, 2004లో విజయం సాధించి ఆనాడు యన్‌డిఏ ప్రభుత్వాన్ని పడగొట్టి, ఇక్కడ చంద్రబాబు నాయుడి ప్రభుత్వాన్ని పడగొట్టి, ఢిల్లీకి పోయిన తర్వాత మొట్టమొదటి యుపిఏ క్యాబినెట్ మీటింగు జరిగితే I was the person who raised the voice. కొన్ని సత్యాలను విస్మరించలేం. కొంత మందికి కొన్ని రకాల పిచ్చి ఉండొచ్చు.

దేశ జనాభాలో 1/5 వంతు మంది ముస్లింలు ఉంటారు, అంటే ఈదేశంలో 20కోట్ల ముస్లిం జనాభా ఉంది. ఎవరి కోసం నెగ్లెక్ట్ చేస్తున్నాం వాళ్లని? ఏ దేశం యొక్క మంచిని కాంక్షించి వాళ్లని నెగ్లెక్ట్ చేస్తున్నాం? నక్సలైట్లు, టార్చిలైట్లు, టెర్రరిస్టులు ఎందుకు వస్తున్నారు? విజ్ఞత గల వాళ్లు invite చేసేదేనా ఇది? ఎందుకు చేయాలి? ఇదే క్వశ్చన్ అడిగాను యుపిఏ మీటింగులో. ఇది చాలా మందికి తెలియదు. ఈరోజు నేను చెబుతున్నాను. నేను ఆరోజు మాట్లాడితే చాలా మంది మిత్రులు సపోర్టు చేశారు. శరద్ యాదవ్‌గారు సపోర్టు చేశారు, లాలుప్రసాద్ యాదవ్ గారు సపోర్టు చేశారు, రామ్ విలాస్ పాశ్వాన్‌గారు సపోర్టు చేశారు. ఆరోజు యుపిఏ భాగస్వాములు సపోర్టు చేస్తే, ఆరోజున్న ప్రధాన మంత్రి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలైన సోనియా గాంధీ గారు మాట్లాడి, ఇది అఫీషియల్‌గా చేయవలసిన అవసరముందని భావించి, first cabinet meeting of UPA Government లో అపాయింట్ చేసిన కమిటీ జస్టిస్ రాజేంద్రకుమార్ సచార్ కమిటీ. ఇది హిస్టరీ. ఏదో ఒట్టిగా, బేజారుగా చెప్పడం లేదు. ఈరోజు మేము ఓటు బ్యాంకు రాజకీయం చేయడం లేదు. తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ రాష్ట్రానికి శక్తిని ప్రోది చేయడానికి ... ఆంధ్రప్రదేశ్‌లో అందరమూ మునిగాం, మీరు(ముస్లింలు) కూడా మునిగారు, మీరు కూడా ఉద్యమంలోకి రండని కోరితే, అప్పటి నుంచి భయంకరంగా ముస్లిం సోదరులు బయలుదేరారు. సత్యాన్ని గ్రహించి, మేము కూడా ఈ రాష్ట్రం కోసం కొట్లాడాలని నిర్ణయించుకొని ముస్లిం సోదరులు ఉద్యమంలో పాల్గొన్నారు. ఆ దరిమిలా ఆనాడు మేము ఇచ్చిన హామీ మేరకు నేడు ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. మేము ఉద్యమ పార్టీ నుంచి పక్కా రాజకీయ పార్టీగా మారి ఎన్నికలలో పోటీ చేసే టైములో మేము ఇచ్చిన హామీని తప్పకూడదని చేస్తున్నాం. గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిగారు మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు, మొత్తం డిస్కస్ చేసి ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని పెట్టాము.

ఇంకొక మాట రామచంద్రరావు గారికి మనవి చేస్తున్నాను. ఒట్టిగా, ఆషామాషీగా చెప్పడం లేదు. ఎన్నికల సందర్భంగా నేను 107 మీటింగ్స్ అడ్రస్ చేశాను. ఏమి చేస్తాం అధ్యక్షా, ఒక పార్టీ అధ్యక్షునిగా మినిమమ్ కామన్ మ్యానిఫెస్టో గురించి ప్రతి సభలో చెప్పే బాధ్యత నామీద ఉంటుంది. ఆ 107 సభలలో ఈ గిరిజన, ముస్లింల రిజర్వేషన్ అంశానికి టాప్ ప్రయారిటీ ఇచ్చి, నేను ఆ వేదికల మీద నొక్కి వక్కాణించాను. As against that, we are doing this now. ఎన్నికల సందర్భంగా ఎవరితోనూ మాకు అలయన్స్ లేదు, మేమే స్ట్రెయిట్‌గా పోటీ చేశాం, స్ట్రెయిట్‌గా మ్యానిఫెస్టో పెట్టాం. ప్రజలు మాకు స్పష్టమైన మెజారిటీ ఇచ్చి అధికారాన్ని కట్టబెట్టారు. ఆ దిశలో మేము హామీ నెరవేరుస్తుంటే, ఓటు బ్యాంకు పాలిటిక్స్ చేస్తున్నారని అంటున్నారు. ఈరాష్ట్రంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడానికి ప్రయత్నం చేసింది బిజెపి. అరెస్టు అయి, బస్సుల అద్దాలు పగులగొట్టి, అప్రజాస్వామికంగా వ్యవహారం చేసి, రెండు సభలలో వారికి ప్రాతినిథ్యం ఉండి కూడా, బిల్లు వస్తే ఇక్కడ చెప్పగలిగే అవకాశం ఉండి కూడా చెప్పకుండా బయట రోడ్ల మీద అరాచకాలకు ఈరోజు పాల్పడ్డారు. పలు బస్సుల అద్దాలు పగులగొట్టే ప్రయత్నం చేశారు, బస్సులను కాలబెట్టే ప్రయత్నం చేశారు. మేమేదో మర్యాదగా ఊరుకుంటే, ఓటు బ్యాంకు పాలిటిక్స్ చేస్తున్నారని అంటారా? ఓటు బ్యాంకు పాలిటిక్స్ మేము చేస్తున్నామా? ఓటు బ్యాంకు పాలిటిక్స్ చేసింది వారు, బస్సులను కాలబెట్టే ప్రయత్నం చేసింది వారు, అరాచకాలు చేసే ప్రయత్నం చేసింది వారు. ఇవన్నీ చేసి ఇక్కడ ఓటు బ్యాంకు పాలిటిక్స్ చేస్తున్నారంటే ఎలా? ఓటు బ్యాంకు పాలిటిక్స్ మేము చేస్తామా?

శ్రీ యన్. రామచంద్రరావు: అధ్యక్షా, వాస్తవంగా ముస్లిం కమ్యూనిటీలో వెనుకబాటుతనం ఉంది. లేదని నేను ఎప్పుడూ చెప్పడం లేదు.

میں ایک معمولی آدمی ہوں۔ آپ نے تو چالاکی سے مجھے اٹکانے کی کوشش کی۔

స్వాతంత్ర్యం వచ్చిన 70సంవత్సరాలలో దాదాపు 60 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసిన తర్వాత కూడా ముస్లింలు ఇంకా వెనుకబడి ఉన్నారంటే ఎవరిని నిందించాలి? We have to blame the party/ government which ruled this country for 60 years. ఆ 60, 70 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ముస్లింల వెనుకబాటుతనం ఉంది. రాజేంద్రకుమార్ సచార్ కమిటీ రిపోర్టు ఉండవచ్చు. We are not denying the facts. Backwardness is there in every community, in every region. We have to bring them up. We have to uplift them.

ఇతర రాష్ట్రాలలో రిజర్వేషన్ 60 శాతం కన్నా ఎక్కువే ఉందని అంటున్నారు. జార్ఖండ్ విషయం చెబుతాను. చిన్నప్పుడు నేను అక్కడే పెరిగాను. నేను ఐదో తరగతి వరకు జార్ఖండ్‌లోనే చదువుకున్నాను. మా ఫాదర్ అక్కడ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా ఉండేవారు. జార్ఖండులో ట్రైబల్ పాపులేషన్ ఎక్కువ. అన్ని రిజర్వేషన్స్ కలిపితే అక్కడ దాదాపుగా 60శాతం వస్తుంది. ఈశాన్య భారతంలో మణిపూర్ మరియు ఇతర రాష్ట్రాలు షెడ్యూల్ స్టేట్స్. ఆర్టికల్–371

క్రింద వాటికి కొన్ని ప్రత్యేకతలున్నాయి. They are purely tribal states కాబట్టి రిజర్వేషన్ ఎక్కువగా ఉంది. ముస్లింలను వెనుకబాటుతనం నుంచి పైకి తీసుకురావడంలో పొరపాటు లేదు. ఆరోజు ఎన్నికల ప్రచారంలో నరేంద్రమోదీ గారు ఏమన్నారంటే ......

ہندوؤں اور مسلمانوں کو آپس میں نہیں لڑنا چاہئے ۔ دونوں کو مل کر غریبی سے لڑنا چاہئے ۔

That was the attitude of our Prime Minister. ఇద్దరం కలిసి పేదరికంతో, దరిద్ర్యంతో కొట్లాడాలి కానీ ఇద్దరం కొట్టుకుంటే లాభం లేదన్నారు. ఈరోజు నరేంద్రమోదీ గారు భువనేశ్వర్‌లో చేసిన వ్యాఖ్య ఏదైతే ఉందో దాన్ని we welcome that. You try to bring them up. కానీ వాళ్లను డివైడ్ చేసే పరిస్థితి తీసుకొస్తే, this is going to boomerang you. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నది మేము కాదు. మీకు మెజారిటీ ఉంది, క్లియర్ మ్యాండేట్ ఉంది. అలాగే సెంటర్లో మా మ్యానిఫెస్టో మాకుంది. We have our own manifesto. We have our own ideology. We oppose the reservation on religion basis, whatever name you may give. ఈ బిల్లులో ట్రైబల్ రిజర్వేషన్‌ని మాత్రమే సపోర్టు చేస్తూ, ముస్లిం రిజర్వేషన్ మతపరమైనది కాబట్టి దాన్ని నేను వ్యతిరేకిస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(బిజెపి సభ్యులు శ్రీ యన్. రామచంద్రరావు వాకౌట్ చేశారు)

మిస్టర్ ఛైర్మన్: గౌరవ ముఖ్యమంత్రిగారు బిల్లుపై మాట్లాడుతూ మొత్తం వివరాలు చెప్పి ఉన్నారు కాబట్టి ఇప్పుడు కేవలం సింగిల్ క్లారిఫికేషన్ మాత్రమే అడగాలని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): ہم نے آپ سے official amendment کے لئے جو گزارش کی کہ آپ بی سی ای کے وہ چار فیصد retain کر کے آپ بی سی ایف category کو introduce کرکے اس میں 8% دیں تو اس بارے میں وضاحت کریں۔

جناب کے ۔ چندر شیکھر راو (Janab K.Chandrashekar Rao): جعفری صاحب، میں آپ کو یقین دلاتا ہوں ۔ پورے بڑے بڑے وکیلوں سے بات کرنے کے بعد، ہائی کورٹ اور سپریم کورٹ کے Judgements کے مطابق ابھی ہمارے پاس چار فیصد تحفظات جاری ہیں ۔ ہم نے بالکل یہ قدم اٹھایا ہے کہ وہ چار فیصد تحفظات کوئی نقصان میں نہیں جائیں گے کیونکہ وہ 50% کے اندر ہیں ۔ تو اسی لئے ہم کو اس میں دھوکہ نہیں ہے ۔ ہم اس کا پورا تحفظ کرلیں گے ۔ جو آٹھ فیصد extra دیا جارہا ہے، یہی معاملہ بنے گا، لیکن چار فیصد کا کسی بھی قیمت پر معاملہ نہیں بنے گا ۔ اس واسطے آپ بے فکر رہ سکتے ۔ سب کی رائے لینے کے بعد ہی میں نے یہ فیصلہ کیا ہے ۔ جب final بھیجیں گے، اس میں میں آپ کو بتاتا ہوں ۔ یہ میں آپ کو یقین دلاتا ہوں ۔ آپ سے گزارش ہے کہ آپ اپنا amendment واپس لے لیجئے ۔

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): ہم نے جو amendment move کیا، اس کو ہم واپس لیتے ہیں ۔

SRI K. CHANDRASEKHAR RAO: I request Sri Syed Aminul Hasan Jafri to please withdraw the amendment proposed by him to this Bill.

SRI SYED AMINUL HASAN JAFRI: I am withdrawing my amendment.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యాన్ని, స్ఫూర్తిని నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. కేంద్ర స్థాయిలో ఏ అవసరం వచ్చినా మాపార్టీ తరఫున పూర్తిగా సహకరిస్తామని మా యల్‌ఓపి గారు ఇంతకు ముందే చెప్పారు. ఈరోజు ప్రధాన మంత్రి గారి నోటి నుంచి చాలా కాలం తర్వాత ఒక మంచి మాట వచ్చిన నేపథ్యంలో దాన్ని మేము స్వాగతిస్తున్నాం. మా ప్రక్క సభ్యులు కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చాలా మాటలు మాట్లాడారు. ఇప్పుడు దాని జోలికి పోకుండా, ఆన్ రికార్డ్ పెద్దలు, గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఒక మాట తప్పకుండా చెప్పాలి. గౌరవంతో చెబుతున్నాను, వెంకయ్యనాయుడు గారు పెద్ద మనిషి, కేంద్ర మంత్రిగా ఉండి, ప్రధాన మంత్రికి కళ్లు, చెవులుగా వ్యవహరించే వ్యక్తిగా ఉండి ... ఈ రిజర్వేషన్స్ వస్తే తెలంగాణ మరొక పాకిస్తాన్ అవుతుందని అనడాన్ని మేము తీవ్రంగా గర్హిస్తున్నాం, ఖండిస్తున్నాం. కేంద్రంలో బాధ్యత గల మంత్రిగా ఉండి, పాకిస్తాన్‌తో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఈ బిల్లు తెస్తున్న సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో మనవి చేస్తున్నాను, ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్, ప్రైవేట్ ఇండస్ట్రీస్‌లో కూడా ఈ రిజర్వేషన్స్‌ని అమలు చేసే విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. ఆర్థిక వెనుకబాటుతనంలో ఉండి, చిన్న చిన్న కొలువులు చేస్తున్న ఉన్నత కులాల వాళ్లు చాలా మంది ఉన్నారు. తదుపరి విడతలో వీళ్లకు కూడా రిజర్వేషన్ కల్పించే అవకాశం ఉంటే పరిశీలించాలని కోరుతున్నాను. మీ మీద, సభ మీద గౌరవంతో ఈ బిల్లును సమర్థిస్తున్నాం, చాలా విషయాలు చెప్పాల్సి ఉంది, నాకు కొంచెం అవకాశం ఇస్తే బాగుంటుంది. అయినా ఛైర్‌ని ధిక్కరించే మనస్తత్వం నాది కాదు. ఏదేమైనా వెంకయ్యనాయుడు గారు తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఈ సభ ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

CHAIRMAN: The question is:

"That the Telangana Backward Classes, Scheduled Castes and Scheduled Tribes (Reservation of Seats in Educational Institutions & of Appointments or Posts in the Services under the State) Bill, 2017 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 9, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That there are no amendments to the Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title and they do stand part of the Bill".

(Pause)

Motion was adopted and the Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. CHANDRASEKHAR RAO: I beg to move:

"That the Telangana Backward Classes, Scheduled Castes & Scheduled Tribes (Reservation of Seats in Educational Institutions & of Appointments or Posts in the Services under the State) Bill, 2017 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Backward Classes, Scheduled Castes & Scheduled Tribes (Reservation of Seats in Educational Institutions & of Appointments or Posts in the Services under the State) Bill, 2017 be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

**THE TELANGANA HERITAGE (PROTECTION, PRESERVATION, CONSERVATION & MAINTENANCE) BILL, 2017.**

SRI AZMEERA CHANDULAL (Minister for S.T. Development, Tourism & Culture): I beg to move:

"That the Telangana Heritage (Protection, Preservation, Conservation & Maintenance) Bill, 2017 be taken into consideration".

CHAIRMAN: Motion moved. Now, I request the Hon'ble Chief Minister to explain the salient features of the Bill.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నపుడు హెరిటేజ్ బిల్లు ఒకటి తెచ్చారు. అది అసమగ్రంగా, మొత్తం రాష్ట్రానికి సంబంధించిన బిల్లుగా కాకుండా కేవలం హైదరాబాదు నగరంలో ఉండే కొన్ని కట్టడాలు, కొన్ని ప్రైవేటు బిల్డింగులు ఇన్‌క్లూడ్ చేసి బిల్లు తెచ్చారు. అయితే నేడు మనం తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన క్రమంలో, ఒక సమగ్రమైన హెరిటేజ్ బిల్లును తీసుకురావలసిన అవసరం ఉంది. ఆర్కియాలజీ డిపార్టుమెంటుకి అప్పజెప్పిన సంస్థలున్నాయి, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు బిల్డింగులను కూడా తీసుకున్నారు, వాటిని ఎవరు నిర్వహించాలో అర్థం కాని పరిస్థితిలో బాధ పడుతున్నారు. హెరిటేజ్‌కి ఫిట్ కానివి కొన్ని ఉన్నాయి. మన గ్రీన్‌ల్యాండ్ గెస్ట్ హౌస్‌ని కూడా హెరిటేజ్ బిల్డింగు జాబితాలో పెట్టేశారు. ఈ విధంగా రకరకాలుగా ఉంది. దాన్ని రెవ్యూ చేయవలసిన అవసరం ఉంది. మనకు చాలా పెద్ద కోటలున్నాయి. రాజపేటలో ఒక ఫోర్ట్ ఉంది, దోమకొండలో ఒక ఫోర్ట్ ఉంది, వనపర్తిలో ఒక ఫోర్ట్ ఉంది, చాలా కోటలున్నాయి, రాజులు పరిపాలించారు, చాలా పెద్ద హిస్టరీ ఉంది.

మనకి హైదరాబాదు సిటీలో చాలా హెరిటేజ్ ఉంది. చాలా విషయాలను ప్రక్కన పెట్టి గతంలో ఆ బిల్లును తీసుకొచ్చారు. కొన్ని అనవసరమైనవి పెట్టారు, పెట్టవలసినవి పెట్టలేదు. Only Hyderabad city was considered, entire State ను కన్సిడర్ చేయలేదు. రేపు మన చరిత్ర, మన సంస్కృతి ఖచ్చితంగా ముందు తరాల వారికి తెలియవలసిన అవసరం ఉంది. అందువల్ల హెరిటేజ్ బిల్లును సమగ్రంగా తీసుకొచ్చాం. చీఫ్ సెక్రటరీ ఛైర్మన్‌గా ఒక కమిటీ వేసి, ఏవిధమైన హెరిటేజ్ ఉండాలి, ఏయే అంశాలుండాలో పరిశీలించి మార్చాలని ఈ బిల్లును తీసుకొచ్చాం. ఇందులో ప్రతిష్టకి పోవలసిన అవసరం లేదు, ఇందులో వివాదాస్పదమైంది కూడా ఏమీ లేదు. నేను అసెంబ్లీలో యల్ఓపి గారితో చెప్పాను, ఇక్కడ కూడా చెబుతున్నాను. ఒక ఆల్ పార్టీ మీటింగు ఏర్పాటు చేస్తామని చెప్పాం. ఆల్ పార్టీ మీటింగు ఏర్పాటు చేసి, ఇప్పుడున్న జాబితాను ముందు పెట్టి ఏవిధంగా చేయాలో డిసైడ్ చేసే అంశాన్ని చీఫ్ సెక్రటరీకి అప్పగిస్తాం. ఆ తర్వాత చీఫ్ సెక్రటరీగారి అధ్యక్షతన కమిటీ నిర్వహించబడుతుంది కాబట్టి దీంట్లో పెద్ద ఇబ్బందికరమైన పరిస్థితి

ఏమీ లేదు. కాబట్టి ఈ బిల్లును పాస్ చేయాలని గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That the Telangana Heritage (Protection, Preservation, Conservation & Maintenance) Bill, 2017 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 22, SCHEDULE 1, 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 22, Schedules 1, 2 & 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That there are no amendments to the Clauses 2 to 22, Schedules 1, 2 & 3, Clause 1, Enacting Formula and Long Title and they do stand part of the Bill".

(Pause)

Motion was adopted and the Clauses 2 to 22, Schedules 1, 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI AZMEERA CHANDULAL (Minister for S.T. Development, Tourism & Culture): I beg to move:

"That the Telangana Heritage (Protection, Preservation, Conservation & Maintenance) Bill, 2017 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Heritage (Protection, Preservation, Conservation & Maintenance) Bill, 2017 be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

**THE TELANGANA GOODS AND SERVICES TAX BILL, 2017.**

SRI EATALA RAJENDER (Minister for Finance & Planning): (Deputising the Hon'ble Chief Minister) I beg to move:

"That the Telangana Goods and Services Tax Bill, 2017 be taken into consideration".

CHAIRMAN: Motion moved. Now, I request the Minister for Finance & Planning to explain the salient features of the Bill.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ప్రపంచంలో 196 దేశాలుంటే 160 దేశాలలో ఈ జియస్‌టి అమలు జరుగుతోంది. మన దేశంలో కూడా ఒకే దేశం, ఒకే పన్ను ఉండాలనే సంకల్పంతో ఆనాటి యన్‌డిఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలోనే దీనికి పునాది వేయడం జరిగింది. 2006లో కూడా ఈ ప్రయత్నం జరిగింది. 2009లో ఆ బిల్లు పాస్ కాకపోవడంతో దాన్ని విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. మళ్లీ యన్‌డిఏ గవర్నమెంటు వచ్చిన తర్వాత, 2014లో దీన్ని అడాప్ట్ చేసుకొని empowered committee వేయబడి, ఆ కమిటీ అనేక సంవత్సరాలు చర్చోపచర్చలు జరిపి, ఆ తదుపరి జియస్‌టి కౌన్సిల్ ఫార్మ్ అయి, అనేక సందర్భాలలో చర్చలు జరిగిన తర్వాత నిర్ణయానికి రావడం జరిగింది. మన రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక రకాలైన పన్నులు subsume అయిపోతాయి. కేంద్రంలో ఉండే పన్నులన్నీ కూడా subsume అయిపోయి ఒకటే పన్ను విధానం ఉండాలన్నది దీని ఉద్దేశం. దీని ద్వారా మన రాష్ట్రానికి, మన హక్కులకు భంగం కలగకుండా ఉండే పద్ధతిలో, మనకి ఆర్థికంగా భారం పడకుండా ఉండే పద్ధతుల్లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపరంగా అనేక రకాల సూచనలు, సలహాలు చేయడం జరిగింది. అంతేగాకుండా గతంలో వ్యాట్ అమలు చేస్తున్నపుడు ఏ నష్టాలైతే రాష్ట్రాలు చవిచూశాయో మళ్లీ అదే నష్టాలు చవిచూడకుండా ఉండే పద్ధతుల్లో నష్టపోయిన రాష్ట్రాలకు కాంపెన్సేషన్ కూడా ఇవ్వాలని, కాంపెన్సేషన్ ఇవ్వడమే కాకుండా దాన్ని చట్ట రూపంలో పెట్టాలనే సూచన చేసినపుడు దాన్ని కూడా అంగీకరించడం జరిగింది. దీంట్లో కాంపెన్సేషన్ ప్రొవిజను కూడా పొందుపరచడం జరిగింది.

6.20 సా.

మన రాష్ట్రంలో పెట్రోలియం ఉత్పత్తులు, లిక్కర్‌ని జిఎస్‌టి పరిధిలోంచి మినహాయించుకొని పెట్టుకోవడం జరిగింది, మిగతా అన్ని రకాల ట్యాక్స్‌లు అందులోనే ఉన్నాయి. కేంద్రం కూడా ప్రత్యక్షంగా ఉన్నటువంటి Income Taxని మినహాయించడం జరిగింది. పరోక్షంగా ఉన్నటువంటి Custom Duty కూడా ఈ జిఎస్‌టి పరిధిలో లేదు. జిఎస్‌టి పరిధిలోకి ఇప్పటి వరకు ఉన్నటువంటి Services Tax and Central Excise Duty మాత్రమే రావడం జరుగుతుంది. రాష్ట్రాలకు కమర్షియల్ ట్యాక్స్ ద్వారా వచ్చేటటువంటి ఆదాయంలో సగం వాటా కేంద్రానికి పోతోంది. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ట్యాక్స్ ఏదైతే ఉందో, అందులో సగం

మనకు వస్తుంది. కాబట్టి, అందులో మొత్తంగా చూసినప్పుడు కొంత నష్టం వచ్చేటటువంటి ఆస్కారం ఉంది. కానీ, తెలంగాణ రాష్ట్రంలో మరీ ముఖ్యంగా హైదరాబాద్ సర్వీసెస్ సెక్టార్‌లో బాగా ముందుకు పోతూ ఉంది కాబట్టి, expand అవుతోంది కాబట్టి, రాబోయే కాలంలో కొంత మెరుగైన కలెక్షన్స్ వచ్చి మనకు ట్యాక్స్‌ల ద్వారా ఆదాయం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నాము.

అంతే కాకుండా మనకి ఒకవేళ నష్టం వస్తే, 2015-16వ సంవత్సరంలో ఏ ట్యాక్స్ అయితే మనకు కలెక్షన్స్ ద్వారా వచ్చిందో ఆ ట్యాక్స్‌ని బేస్ చేసుకొని 14శాతం దానికి add చేసుకున్న తరువాత కూడా ఆ గ్రోత్‌కంటే తక్కువ వచ్చినప్పుడు మనకు కేంద్రం నుండి కాంపెన్సేషన్ వచ్చే ఆస్కారం ఉంది. దీనిని దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలు గతంలో పాస్ చేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం పాస్ చేసుకున్న తరువాత మొట్టమొదటి రాష్ట్రంగా ఈరోజు మనం జిఎస్‌టి బిల్లును పాస్ చేసుకోబోతున్నాం. ఇందులో నష్టం వచ్చే అంశం లేదు. కాబట్టి, దీనిని గౌరవ సభ్యులందరు అర్థం చేసుకొని దీనికి మద్దతు ఇచ్చి పాస్ చేయాలని కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That the Telangana Goods and Services Tax Bill, 2017 be taken into consideration".

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 174, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 174, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That there are no amendments to the Clauses 2 to 174, Clause 1, Enacting Formula and Long Title and they do stand part of the Bill".

(Pause)

Motion was adopted and the Clauses 2 to 174, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI EATALA RAJENDER (Minister for Finance & Planning): I beg to move:

"That the Telangana Goods and Services Tax Bill, 2017 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Telangana Goods and Services Tax Bill, 2017 be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

Now, with the consent of the House, I adjourn the House sine die.

(Then, with the consent of the House, the House was adjourned sine die at 6.22 p.m.)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**